తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 343 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం మార్చి 22, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

- ఆర్‌ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు
- నాబార్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్

**హైదరాబాద్,21(తెలుగు వెలుగు):** మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ ఛైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు ఛైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ ఛైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్‌ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు ఛైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి వివరాలు 2లో

# రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం

- హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు
- తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మాలక్ష్యం
- కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి



**న్యూఢిల్లీ,మార్చి21(తెలుగు వెలుగు):** రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ వివరాలు 2లో

## బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు




**హైదరాబాద్,మార్చి21(తెలుగు వెలుగు):** బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు. వివరాలు 2లో

## హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

- కర్నాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ
- సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్
- 18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్




## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

- ఆ రెండు పార్టీలకు ఓట్లు.. సీట్లే ముఖ్యం : కేటీఆర్



**హైదరాబాద్,మార్చి21(తెలుగు వెలుగు):** బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని వివరాలు 2లో

## తెలంగాణలో వడగళ్ల వానలు

- వాతావరణ కేంద్రం హెచ్చరిక
- పలు జిల్లాల్లో వడగళ్ల వానలు



**హైదరాబాద్,21(తెలుగు వెలుగు):** తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. వివరాలు 2లో

## 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు

- బెట్టింగ్ ప్రమోషన్‌లో దూకుడుపెంచిన పోలీసులు
- 108 బెట్టింగ్ యాప్స్ బ్లాక్




## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



**హైదరాబాద్,మార్చి21(తెలుగు వెలుగు):**రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మొత్తం 11,547 పాఠశాలల నుంచి 5.09 లక్షల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు ఏర్పాటుచేశారు. 25 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్షలకు అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.



## మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి: ఈటెల

**న్యూఢిల్లీ,మార్చి21(తెలుగు వెలుగు):** మూసీ ప్రక్షాళన, మురుగునీటి శుద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. పార్లమెంట్ లో మాట్లాడిన ఆయన.. శుభ్రమైన తాగునీటి కోసం తెలంగాణకు నిధులు వివరాలు 2లో

## ఉగాది నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం



**హైదరాబాద్,21(తెలుగు వెలుగు):** రాష్ట్రంలో ని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు వివరాలు 2లో

## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరని నిలదీశారు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.


## ఉగాది నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరా లను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తా మని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భా విస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బెట్టింగ్ యాప్ కేసు కొట్టేయండి: శ్యామల

**హైదరాబాద్,మార్చి21(తెలుగు వెలుగు):** బెట్టింగ్ యాప్‌ల కేసులో యాంకర్ శ్యామల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ యాప్ కేసులో తనపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను క్వాష్ చేయాలని పిటిషన్ వేశారు. దీనిపై కోర్టులో విచారణ జరగనుంది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. సామాజిక మాధ్యమాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో టీ-వీ యాంకర్ విష్ణుప్రియ, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ రీతూచౌదరిలను పంజాగుట్ట పోలీసులు నిన్న సుదీర్ఘంగా విచారించిన విషయం తెలిసిందే.



## రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం

(మొదటి పేజీ తరువాయి)

దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం ముద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

## హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

- కర్నాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ
- సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్
- 18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్

**బెంగళూరు,మార్చి21(తెలుగు వెలుగు):** కర్ణాటకలో మంత్రులు సహా అనేక మంది ముఖ్యనేతలే లక్ష్యంగా కొనసాగుతోన్న 'హనీ ట్రాప్'వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. జాతీయ స్థాయి నేతలు సహా 48 మంది రాజకీయ నాయకులు ఇందులో బాధితులుగా ఉన్నారంటూ ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. దీనిపై శుక్రవారం కర్ణాటక అసెంబ్లీ దద్దరిల్లింది. సమావేశాల వేళ ప్రతిపక్ష భాజపా నేతలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. దాంతో సభా కార్యక్రమాలకు అడ్డుపడిన 18 మంది భాజపా ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రకారం.. వేటుకు గురైన సభ్యులు అసెంబ్లీ హాల్, లాబీ, గ్యాలరీలోకి ప్రవేశించకూడదు. వారు ఏ స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనకూడదు. అసెంబ్లీ ఎజెండాలో వారి పేర్లతో ఎలాంటి అంశం లిస్ట్ కాకూడదు. ఈ సమయంలో వారికి రోజూవారీ భత్యాలు కూడా అందవు. ఇక సస్పెండైన ఎమ్మెల్యేలను మార్షల్స్ బలవంతంగా బయటకు తరలించారు. దీనిపై బిజెపి తీవ్రంగా స్పందించింది. విచారణ కోరితే సస్పెన్షన్ వేటు వేయడం, అదికూడా ఆరునెలలు వేయడం దారుణమన్నారు.



సిద్దరామయ్య నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం నిజాలు దాస్తోందని విమర్శించారు. సంచలనంగా మారిన 'హనీ ట్రాప్' వ్యవహారాన్ని శుక్రవారం సభలో భాజపా నేతలు లేవనెత్తారు. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభమైతే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకు పోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాం శమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటున్నారని పేర్కొన్నారు.


## తెలంగాణలో వడగళ్ల వానలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు- క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలరాలాయి. సిద్ధిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

## 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు

- బెట్టింగ్ ప్రమోషన్‌లో దూకుడుపెంచిన పోలీసులు
- 108 బెట్టింగ్ యాప్స్ బ్లాక్




**హైదరాబాద్,మార్చి21(తెలుగు వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలతో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో పోలీసులు దూకుడుగా ముందుకెళ్తున్నారు. బెట్టింగ్ యాప్స్ యజమానులే టార్గెట్‌గా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే బెట్టింగ్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న బాధితుల వివరాలు సేకరించారు. బెట్టింగ్ ఊబిలో చిక్కుకుని ఒక్క ఏడాదిలో 15 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తెలంగాణ వ్యాప్తంగా 15 కేసులు నమోదు చేశారు. ఆయా బెట్టింగ్ యాప్స్ గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, ప్రమోటర్లను నిందితులుగా చేర్చనున్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ కేసులపై పోలీస్‌శాఖ లీగల్ ఒపీనియన్‌కు వెళ్లబోతుంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కి మాత్రమే ప్రకటనలు చేశామంటున్నారు విజయ్, రానా. అయితే సెలబ్రిటీల నుంచి కీలక అంశాలు రాబట్టిన పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులపైన ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్ చేశారు. మరో 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు ఇచ్చారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు తెలంగాణలో యాక్సెస్ కాకుండా. జియో-ఫెన్సింగ్ టెక్నాలజీతో చర్యలు తీసుకుంటోంది. కాగా బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే విష్ణుప్రియ, రీతూచౌదరి, తేస్టీ తేజ, కిరణ్‌గౌడ్‌లను పోలీసులు విచారించారు. శ్యామల, అజయ్ సన్నీ, సుప్రీత, సన్నీ సుధీర్‌లను విచారణ కోసం సంప్రదించగా వారి ఫోన్లు స్విచాఫ్ వచ్చినట్లు సమాచారం. అలాగే మరికొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. విచారణ భయంతో హర్షసాయి, ఇమ్రాన్, భయ్యా సన్నీయాదవ్‌లు పరారీలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌తో సినీనటులు, ఇన్‌ఫ్లూయెన్సర్లు భారీగా లబ్ధి పొందారని, అసలు వారికి ఏయే మార్గాల్లో డబ్బు వచ్చిందని పోలీసులు ఆరా తీస్తున్నారు.

## మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి: ఈటెల

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో పట్టణీకరణ వేగంగా పెరిగిపోతుండటంతో.. నీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇక, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు, సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సవాళ్లను గుర్తించి కేంద్రం స్మార్ట్ సిటీ-స్, అమృత్ పథకాల కింద నిధులు ఇవ్వడం ఎంతో ప్రశంసనీయమైందన్నారు.

## బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితువు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల కోట్లు అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని.. భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్.. గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు. కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. మీ నిర్వాకం వల్ల ఈ ఏడాది 34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి. తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.

## కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో పల్టీ

- 17మందికి గాయాలు.. 5గురి పరిస్థితి విషమం

**మహబూబాబాద్,మార్చి21(తెలుగు వెలుగు):** కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తాకొట్టడంతో 17మందికి గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం కూలీలతో వెళ్తున్న ఆటోను పెద్దనాగారం స్టేజి సమీపంలో ఓ లారీ ఢీకొట్టింది. దీంతో 17 మంది గాయపడ్డారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండగా, మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే... తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన 14 మంది, ఫతేపుర గ్రామానికి చెందిన ముగ్గురు మొత్తం 17 మంది మహిళా కూలీలు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలంలో మిర్చి ఏరడానికి ఆటోలో వెళు న్నారు. ఈ క్రమంలో పెద్దనాగారం స్టేజీ సమీపంలోని ఇటుకల బట్టి వద్ద ఎదురుగా వస్తున్న లారీ.. ఆటోను ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఆటో రోడ్డు పక్కన ఉన్న ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లింది. అందులో ఉన్నవారంతా చెల్లాచెదురుగా పడిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మూడు అంబులెన్సుల్లో మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. వారిలో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు.



తెలుగు-వెలుగు
శనివారం,
22 మార్చి 2025
GENERAL NEWS

## స్వయం ఉపాధితో ముందడుగు వేయాలి

**- బీఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



**గుమ్మడిదల :**ఉద్యోగాలపై పూర్తిగా ఆధారపడకుండా ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి అవకాశాలను అన్వేషించి ముందడుగు వేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని హాస్టల్ రోడ్డులో సారా పుణ్యమా భాస్కర్ గౌడ్ ఏర్పాటు చేసిన న్యాచురల్ డ్రాప్స్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూసే బదులు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని అన్నారు. చిన్న స్థాయి వ్యాపారాలను పరిశ్రమలు ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించుకొని ఆర్థికంగా అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, బండాల భాస్కర్, చంద్రారెడ్డి, జయపాల్ రెడ్డి, సారా మహేష్ గౌడ్, శేఖర్ గౌడ్, లడ్డూ, సాయి యాదవ్, వెంకటేష్ యాదవ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం






**అన్నపురెడ్డిపల్లి మార్చి 21( తెలుగు వెలుగు ప్రతినిధి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య బృందం శాంతినగర్ శివారు అటవీ ప్రాంతంలోని చతిస్గడ్ ఆదివాసీలు నివసించే రజబలి నగర్ లో వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది .ఈ శిబిరంలో జ్వర పీడితులకు మలేరియా రాపిడ్ టెస్ట్ చేసి ఫలితము నిర్ణయించి వెంటనే చికిత్స ను ప్రారంభించడం జరిగినది. గర్భిణీ స్త్రీలను పరీక్షించి తగిన సలహాలు మందులు ఇవ్వడం జరిగినది. దోమల నివారణకు గాను ఫోకల్ స్ప్రే చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైద్యుల వైద్యురాలు డాక్టర్ ప్రియాంక ,హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్, ఆరోగ్య కార్యకర్తలు ప్రేమలత, జ్యోతి, ఆశ కార్యకర్త సీతమ్మ మరియు శంకర్ పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ఎన్నికల అధికారిగా పెదపూడి ఇవోపిఆర్డి

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి)** :సామర్లకోట మండలం వేమవరం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా ఎన్నికల అధికారిగా పెదపూడి ఇఓపిఆర్డి మల్లిడి సత్యనారాయణ రెడ్డిని ఎన్నికల అధికారిగా నియమించడం జరిగింది.శుక్రవారం ఈ సందర్భంగా ఇవోపిఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థలో ఖాళీగా ఉన్న ఉప సర్పంచ్ పదవులకు ఈనెల 27వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ముందుగా ప్రత్యేక గ్రామపంచాయతీ సమావేశం నిర్వహించి అజెండా కాపీలు పంచి 27వ తారీఖున జరుగు సమావేశంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు చేతులు ఎత్తడం ద్వారా మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని ఇవోపిఆర్డి ఎంఎస్?ఎన్ రెడ్డి చెప్పారు.



## విద్యార్థుల కోసం నూతన బస్సు సర్వీస్ ప్రారంభం



**జిన్నారం:** జిన్నారం మండలంలోని విద్యార్థినీ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిన్నారం నుండి సికింద్రాబాద్ వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థుల కోసం జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ ప్రత్యేక చొరవతో జీడిమెట్ల డిపో మేనేజర్ తో మాట్లాడి ఉదయం 7 గంటలకు జిన్నారం నుండి సికింద్రాబాద్ వెళ్లే బస్సు రూట్ ను ప్రారంభించడం జరిగింది. నూతన బస్సును జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగింది. జిన్నారం నుండి హైదరాబాద్ కు వెళ్లే విద్యార్థులకు ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా ఉదయం పూట ఈ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ప్రజలు మహిళలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రవీందర్ గౌడ్ గారు తెలిపారు. ఈ బస్సు సర్వీస్ తో ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు మహిళలకు మరింత సౌకర్యంగా ప్రయాణం చేయడానికి వీలు కల్పించినందుకు జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.అలాగే ఈరోజు నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెబుతూ పరీక్షల్లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ మంచి ఉత్తీర్ణులతో పాస్ కావాలని మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు కోరబోయిన నరేష్ యనగండ్ల నరేందర్ పల్నాటి భాస్కర్ గోకర వెంకటేష్ పుట్టి భాస్కర్ ఎరవలి ప్రవీణ్ విష్ణుమూర్తి రొయ్యపల్లి రవి. సంజీవ. నాగారం యాదగిరి. బాలు కోరబోయిన నర్సింలు యాదయ్య పాపయ్య మహేష్ సాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## డీకేఆర్ హైస్కూల్ అభివృద్ధికి ద్వారంపూడి ట్రస్ట్ విరాళం





**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి) :** గొల్లల మామిడాడ డికెఆర్ గర్ల్స్ హైస్కూల్ మౌలిక సదుపాయాల సౌకర్యాలు, ల్యాబ్ పరికరాల అభివృద్ధికి ద్వారంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ద్వారంపూడి వీరభద్రారెడ్డి భారీ విరాళం అందించారు. శు క్రవారం ప్రధానోపాధ్యాయులు సత్తి వెంకట రెడ్డి మాట్లాడుతూ ద్వారంపూడి వీరభద్రారెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకుని రూ.1 లక్ష 98 వేలు పాఠశాలకు అందించడం జరిగిందని తెలిపారు.అదే విధంగా కాకినాడ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లమిల్లి బుచ్చిరెడ్డి, కార్యదర్శి ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి ఈ పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా వీరభద్రా రెడ్డి పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి అన్నారు. దీనికి ముందు వీరభద్రారెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకుని రెడ్డి సంఘం తరపున నల్లమిల్లి బుచ్చిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సత్తి వెంకట రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపి బొకే అందించారు.ద

## 10వ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించి, అక్కడి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు తేది: 21.03.2025 నుండి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, కరుణా హై స్కూల్ మరియు సాహితీ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్. గారు ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి బందోబస్తు ఏర్పాట్లను మరియు పరీక్షా రాయడానికి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు ఉండవలసిన కనీస సదుపాయాలు, అత్యవసర మెడికల్ సేవల గురించి పర్యావేక్షించారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 10వ తరగతి పరీక్షల నిర్వాహణ గైడ్ లైన్స్ పాటిస్తూ, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 %దీచీూ% యాక్ట్ -2023 అమలులో వుంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్.గారు వివరించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఉన్నటువంటి అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని ముందుగానే నోటీసులు జారీ చేసి, మూసివేయించడం జరిగింది అన్నారు. విద్యార్థులకు, ఇన్విజిలేటర్స్ మరియు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్స్ ఎవ్వరికి కూడా పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావడానికి అనుమతించబడవు.పరీక్షా కేంద్రం వద్ద ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లైతే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.

## ఎర్రగుంటలో చలి వేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు........



**అన్నపురెడ్డిపల్లి మార్చి 21 (తెలుగు వెలుగు ప్రతినిధి ):** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని యర్రగుంట గ్రామ ప్రధాన సెంటర్ నందు గల బస్ స్టాండ్ లో తొలిఅడుగు ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేముల రమణ, మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు కలిసి ప్రయాణానికులుకు మంచి నీళ్ళు, మజ్జిగ పోసి చలివేందాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వేముల నరేష్ మాట్లాడుతూ వేసవికాలం ప్రయాణికుల దాహం తీర్చేందుకు తొలి అడుగు ఫౌండేషన్ వారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని అన్నారు. అదేవిధంగా మండలంలో ప్రతి గ్రామంలో వేసవికాలం దృష్ట్యా చలివేంద్రాలని ఏర్పాటు చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో తొలి అడుగు ఫౌండేషన్ సభ్యు లు కాకా గోపాల్ శేఖర్ లాలయ్య, ఆర్ఆర్ ఫార్మసీ సిబ్బంది పార్టీ నాయకులు నున్న బసవయ్య, రహీం అక్బర్, ఖాదర్ అనీష్, వేముల కోటేశ్వరరావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: కాట సుధా శ్రీనివాస్ గౌడ్







అమీన్ పూర్ మున్సిపాలిటీ బీరంగూడలోని ఎస్.కె. బృందావన్ బ్యాంకెట్ హాల్ లో వసుధ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు సమాజంలో ప్రతి రంగంలో ముందుకు వెళ్లాలి, తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. మహిళల ఎదుగుదలకు అనుకూలమైన విధానాలను అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు.

## టిఆర్ఎస్ విధానాలే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుంది

- అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు
- అసంఘాతరంగా కార్మికుల సమస్యలు పరిష్కారం చేయమంటే అరెస్టు చేస్తారా..?
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** అసంఘాతరంగా కార్మికులైన భవనిర్మానం ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటే ముందస్తుగా ఇంటి వద్దకు పోలీసులు వచ్చి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి ప్రవీణ్ కుమార్ అరెస్ట్ చేశారుఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అని పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కార్మికుల గురించి అడిగితే పోలీసులను పెట్టి అరెస్ట్ చేయడం దుర్మార్గం అని అన్నారు. శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తామంటే చలో హైదరాబాద్ వెళ్తామంటే ఇంటిదగ్గర ఉదయం ఆరు గంటలకు వచ్చి అరెస్టు చేశారు జిల్లా వ్యాప్తంగా ఉన్న అరెస్టు చేసిన సిఐటి నాయకులను తక్షణమే విడుదల చేయాలని అసంతరంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో డివైఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ కూడా అరెస్ట్ చేశారు

## గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకో, ముఖ్యమంత్రికి భేషర తుగా క్షమాపణ చెప్పాలి: చిరుమర్తి రాజు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సూర్యాపేట లో జరిగిన బిఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుంగతుర్తి మాజీ శాశన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ఉద్దేశించి నోటికీ వచ్చినట్లు బూతులు మాట్లాడి అవమానపరిచిన గాదరి కిషోర్ వెంటనే ముఖ్యమంత్రికి బేశరత్ గా క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు డిమాండ్ చేసారు. అధికారం కోల్పోయిన ఇంకా అధికారంలో ఉన్నామని అహంకారంతో పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని, తుంగతుర్తి లో నిన్ను బొంద పెట్టిన ఇంకా సిగ్గులేదని ఎద్దేవా చేసారు. బి ఆర్ ఎస్ నేతల బలుపు వల్లనే పార్టీనీ చిదరించుకున్నారని అని అన్నారు. ఇంకోసారి ముఖ్యమంత్రి పైన పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోం అని, నాలుక చీరెస్తాం అని హెచ్చరించారు. బి ఆర్ ఎస్ నాయకులకు పిచ్చి లేచి ఎం మాట్లాడుతున్నారో అర్థం అవ్వటం లేదని వెంటనే పిచ్చి ఆసుపత్రి లో చేరాలని రాజు కోరారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ సేవలు అభినందనీయం: కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జయశంకర్ కాలనీలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో, జె.టి.ఎక్స సంస్థ వారి సహకారంతో డివిజన్ లోని మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి వారి నైపుణ్యాలకి అనుగుణంగా వారికి కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, నిత్యావసర సరుకులు అందిస్తూ వారి భవిష్యత్ కు భరోసా ఇస్తూ, నిర్వహించిన మహిళా జీవనోపాధి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వారి చేతులమీదుగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారు మా డివిజన్ లో ఎన్నో సహాయ కార్యక్రమాలు చేసారని అన్నారు. కరోన టైం లో కూడా ఎంతో మందికి సహాయం చేసి ఆదుకున్నారని గుర్తుచేశారు. డివిజన్ లో ఉన్న పేద మహిళలకు వారికి ఆసక్తి ఉన్న రంగాలలో శిక్షణ ఇస్తూ, చిన్న పిల్లలకు చదువులు చెప్తూ, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియచేసారు. భవిషత్తులో కూడా ఇటువంరి మంచి కార్యక్రమాలు చేసి డివిజన్ లో ఉన్న పేద వారికి ఆసరాగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడ్ల శ్రీనివాస్, మల్లేష్, పోశెట్టిగౌడ్, యాదగిరి, కుమార్, షేక్ బీబీయునైటెడ్ వే ఆ హైదరాబాద్ సభ్యులు కె.రాములు, ప్రశాంత్, పి.రమేష్, టి.శ్రీపతి, ఎం.అక్షిత, కె.లక్ష్మీ, ఈ. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి... హరి వర్ధన్ రెడ్డి





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణలో ఉన్న మహిళలను ఆర్థిక స్వాలంబన సాధించేందుకు ప్రతి ఒక్కరిని కోటీశ్వరులను చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలో కెపిహెచ్బి కాలనీ డివిజన్లోని ఏడవ ఫేసులో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు గా హాజరైనజిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, పాల్గొని మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మహిళలను కోటీశ్వరాలను చేసే దిశగా అడుగులు వేస్తున్న రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నాం అన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్న యమునా వారి టీం కి అభినందనలు తెలియజేశారు. ఇలాంటివి రాబోయే కాలంలో మరెన్నో ప్రారంభించాలని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. పాల్గొన్న సీనియర్ నాయకులు ఐ ఎన్ డి సి సెంట్రల్ కమిటీ సెక్రటరీ కరుణాకర్ నాయుడు, పుష్ప రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు, మేకల మైకల్ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, బండి సుధా, లక్ష్మీ అరవింద, పొడుగు అప్పారావు, నజీర్, అక్బర్, శివ చౌదరి, రమణ, కూకట్పల్లి క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ క్రిస్టోఫర్, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పేరుతో సాంక్షన్ అయిన S c. S T .B C. కార్పోరేషన్ల ద్వారా ఎంపికైన లబ్ధిదారుల పాత రుణాలను ఎత్తివేయకూడదని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన మండలపురం గోపాల్ తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రాజీవ్ యువ వికాస్ పేరుతో నూతన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించింది కానీ గత రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో లక్షలాదిమంది రుణాలు కావాలని దరఖాస్తులు చేసుకున్నారు 2019. 2020 సంవత్సరాలలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఒక్కో కార్పొరేషన్ నుండి అర్హుల లిస్టును ప్రకటించాయి. గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్రంలో 30 వేల మందిని లబ్ధిదారుల గుర్తించి శాంక్షన్ లిస్ట్ తో పాటు 219 కోట్ల రూపాయలు చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపించింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ట్రై కార్ తో పాటు ఎస్సి బిసి మైనార్టీ కార్పొరేషన్లలో సైతం వేలాదిమంది లబ్ధిదారులు శాంక్షన్ లిస్టు చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపాయి కోట్లాది రూపాయలు బకాయిలను విడుదల చేయకుండా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకుండానే హడావిడిగా రాజీవ్ యు వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టడం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ న్ శాంక్షన్ అయిన లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన కలుగుతుంది. వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు ఆన్లైన్లో దరఖాస్త చేసుకోవడానికి తీవ్ర ఆటంకాలుఎదురయే ప్రమాదం ఉన్నది ఎందుకంటే రుణం తీసుకోకపోయినా సాంక్షన్ అయినట్టు ఒకసారి ఆన్లైన్ దరఖాస్తులు ఫీడింగ్ అయిన తర్వాత తిరిగి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రిజెక్ట్ అవుతుంది. దీనితో లక్షలాది మంది యువత రాజీవ్ యువ వికస పథకంలో రుణాలు పొందకుండా మారే అవకాశం ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇవ్వడం లక్ష్యంగా రాజీవ్ యు వికాసం పేరుతో నూతన పథకాన్ని ప్రారంభించింది మార్చి 17 నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని హడావిడిగా ప్రారంభించింది. దీనికి 6000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తున్నట్లు తెలిపింది గత అనేక సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ లో అమలవుతున్న విధానాల నే రాజు యువ వికాసం లో చేర్చింది పైగా గతంలో యూనిట్ కాస్ట్ పదిలక్షల వరకు రుణం పొందే అవకాశం ఉండగా ఈ పథకంలో నాలుగు లక్షల వరకు రుణ సౌకర్యాలు కల్పించడం అన్యాయం. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లు పెండింగ్లో ఉన్న రుణాలను తక్షణం విడుదల చేసి చెక్కుల రూపంలో సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు వారి ఖాతాలలో జమ చేయాలి. రాజీవ్ యువ వికాసంలో ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ను మరో నెలపాటు పొడిగించాలని తెలంగాణ ఎరుకల సంఘం తరఫున ప్రభుత్వాన్ని కోరుచున్నాము. మండల పురం గోపాల్ తెలంగాణ ఎరు కల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్రం

## ప్రతి మహిళను నాయకత్వం కోసం శక్తివంతం చేయడమే మా లక్ష్యం... శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం...







**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రతి మహిళను నాయకత్వం కోసం శక్తివంతం చేయడమే మా లక్ష్యం అని శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం పేర్కొన్నారు. మహిళలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నప్పుడే నిజమైన సమానత్వం మరియు న్యాయం సాధించబడతాయనీ ఇందిరా ఫెలోషిప్ తెలంగాణ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి తెలియజేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంపు ఇందిరా ఫెలోషిప్ కన్వీనర్ విజయలక్ష్మి, రమణి రెడ్డి ఆధ్వర్యంలో బేగంపేట్ లోని తాతచారి నగర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బూట్ క్యాంప్ గొప్ప విజయాన్ని సాధించడంతో బూట్ క్యాంపు కి ముఖ్య అతిధిగా విచ్చేసిన సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కోట నీలిమ, శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం, జాతీయ పరిశోధనా అధిపతి హానికా రేషే ఏఐసీసీ, మేడ్చెల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ హాజరు కావడం ద్వారా ఈ కార్యక్రమం మరింత సుసంపన్నమైంది. ఇందులో ప్రముఖ అతిథి ఆహ్వానితుల నుండి శక్తివంతమైన ప్రేరణాత్మక ప్రసంగాలు చేసారు. సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి కోట నీలిమా తన మాటలతో హాజరైన వారిని ప్రేరేపించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహ వ్యవస్థాపకురాలు ఇందు శ్రీరంగం మహిళలను శక్తివంతం చేయడం మరియు మహిళలకు నిజమైన నాయకత్వం అనే తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. సమాన హక్కులు మరియు యాజమాన్యం అనే ఆలోచన ఆధారంగా మహిళా కేంద్రీకృత రాజకీయాలను బలోపేతం చేయడం, అట్టడుగు స్థాయి మహిళా రాజకీయ నాయకులను సృష్టించడం శక్తి అభియాన్ లక్ష్యం అని అన్నారు. ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి మద్దతు ఇవ్వడంలో మరియు ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారి సమిష్టి కృషి ఈ కార్యక్రమాన్ని పాల్గొన్న వారందరికీ చిరస్మరణీయమైన మరియు ప్రభావవంతమైన అనుభవంగా మార్చింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అద్యక్షులురాళ్లు కృష్ణవేణి, రాధ, రజిత, జోజమ్మ, చంద్రకళ, జ్యోతి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్‌కు ఫిక్స్ వేతనం 18000 రూపాయలు ఇవ్వాలి

- ఆశ వర్కర్స్ పనిభారం తగ్గించాలి -ఉద్యోగ భద్రత కల్పించాలి
- సిఐటియు ఆధ్వర్యంలో ఆత్మకూర్, సదాశివపేట PHC ముందు ధర్నా- వినతి పత్రం
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేటపెరిగిన ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలను ఇవ్వాలని, అనేక సంవత్సరాలు నుంచి పనిచేస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఆశ వర్కర్ల పైన పని భారం తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్స్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సదాశివపేట ఆత్మకూర్ మరియు సదాశివపేట పిహెచ్సి ల ముందు ధర్నా నిర్వహించి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆశా వర్కర్స్ గురించి కనీసం రాష్ట్ర ప్రభుత్వం ఉస కూడా లేదు . బడ్జెట్లో నిధులు కేటాయించాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్స్ కు వేతనాలు పెంచుతామని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిపోయిన వారి గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా ఫిక్స్ వెతకం 18000 ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, చాలీచాలని జీతాలతో అధునపు పని భారంతో పని ఒత్తిడితో తీవ్రమైన సమస్యలు ఆశా వర్కర్స్ ఎదుర్కొంటున్నారు . గతంలో సమ్మె చేసినప్పుడు సమ్మె సందర్భంగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అవి ఇంతవరకు పరిష్కారం చేయలేదు. పారితోషకం పేరుతో ఆశా వర్కర్లను వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు ఆదివారంగానే పండగపూట సెలవులు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్లో ఆశా వర్కర్స్ కు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. అసెంబ్లీ సమావేశాల లోపు తప్పనిసరిగా హైదరాబాద్ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు యశోద లావణ్య స్వరూప, మాధవి యాదమ్మ శ్రీవాణి స్వప్న అనసూయ బాలామణి మంజుల మల్లేశ్వరి నాగరాణి కవిత తదితరులు పాల్గొన్నారు



## పంతం రమణకు మాజీ ఎమ్మెల్యే సత్తి పరామర్శ



**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఇటీవల సామర్లకోటలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పంతం రమణ కుమార్ ని అనపర్తి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం రమణ కుమార్ ని మాజీ ఎమ్మెల్యే సత్తి పరామర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అనపర్తి పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి (మురళి), వాణిజ్య విభాగ అధ్యక్షులు వల్లభ శెట్టి రామ సతీష్, వైసీపీ నేతలు ఉన్నారు.

## దుంబాల ఇంట పెళ్లి సందడి...

### - నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో గల సీనియర్ నాయకులు దుంభాల శ్రీనివాసరెడ్డి కుమారుడి పెళ్లి సందర్భంగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం సాయంత్రం వెంకటేశ్వర్ నగర్ లోని దుంబాల శ్రీనివాస్ రెడ్డి నివాసానికి విచ్చేసిన శ్రీనివాస్ గౌడ్ నూతన దంపతులైన దుంబాల ప్రభాత్ రెడ్డి, మహిక దంపతులను ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్పల్లి సీనియర్ పాత్రికేయులు ఆర్కే దయాసాగర్, కాంట్రాక్టర్ గుట్ట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రామచంద్రాపురం ఈద్గాలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని 112 డివిజన్ ప్రెసిడెంట్ ఈశ్వర్ సింగ్ మరియు నరేష్ ముదిరాజ్ గార్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఉపవాస దీక్షలు విరమించారు. అనంతరం స్వయంగా ముస్లిం సోదరులకు భోజనం వడ్డించి, వారితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, స్థానిక ప్రముఖులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం,
22 మార్చి 2025


## నేడు శేరిగూడలో ఉచిత హెల్త్ క్యాంప్

**తెలుగు వెలుగు మార్చి 22:** ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్, మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శంకర్ పల్లి మండలంలోని శేరిగూడ గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు ఈ హెల్త్ క్యాంపులో మెడికవర్ హాస్పిటల్ నుంచి పేరు గాంచిన వైద్యులు పాల్గొననున్నారు, ప్రజల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు

## బలభద్రపురం వ్యవహారంలో దూకుడు పెంచిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ. గో జిల్లా బ్యూరో (అనపర్తి):** బిక్కవోలు మండలం బలభద్రపురంలో క్యాన్సర్ బారిన సుమారు 300 వందల మంది వ్యక్తులు పడ్డ విషయం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించడంతో అధికారులు వేగంగా స్పందించి చర్యలు తీసుకునేందుకు సిద్ధమౌతున్నారు. బలభద్రపురంలో క్యాన్సర్, కిడ్నీ వ్యాధితోనే కాకుండా పసిపిల్లలు లివర్(అరుదైన )వ్యాధికి అసాధారణ రీతిలో గురవుతున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి సమాచారం అందడంతో వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ కి ఎమ్మెల్యే నల్లమిల్లి సమాచారం అందించడంతో నిపుణుల కమిటీ వేసి బలభద్రపురం పంపి ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్టు ఎమ్మెల్యే కి సమాచారం ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా ఎమ్మెల్యే నల్లమిల్లి ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆ గ్రామానికి నోడల్ టీం పంపనున్నట్టు చెప్పారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ తో కూడా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడగా బలభద్రపురం అధికారులను పంపి కాలుష్యంపై శాంపిల్స్ తీసి నివేదిక తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిఎస్ఎల్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడితే వారు కూడా సహకారం అందిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ తో మాట్లాడితే గ్రామానికి అధికారులను పంపి కాలుష్యంపై శాంపిల్స్ నివేదిక అందించడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్యే నల్లమిల్లికి నేడు (శుక్రవారం) వైజాగ్ పర్యటనలో ఉన్నప్పటికీ ప్రజలకోసం బలభద్రపురం సమస్యను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం పట్ల గ్రామస్తులు ఎమ్మెల్యే నల్లమిల్లి కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రీయ అవిష్కరణ సప్తాహ్

**మంథని:** రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ్ లోభాగంగా ఈరోజు 8, 9వ తరగతి విద్యార్థులను (86మంది) క్షేత్ర పర్యటనకు తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గోపాల్ పూర్, బిట్టుపల్లి, న్యూ రచ్చపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న వరి ,పత్తి , దోస, బెండ, మామిడి తోటలను సందర్శించి నీటిపారుదల విధానాలు ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను, చెరువు ద్వారా, కాలువల ద్వారా నీటిపారుదల పద్ధతులను తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా గొర్రెల పెంపకం, కోళ్ల ఫామ్ సందర్శించి అక్కడ అమలవుతున్న పెంపకం విధానాలను విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎన్ శైలజ, దొంతుల కుమార్, కొమరోజు శ్రీనివాస్, శ్రీకాంత్ ,శంకరయ్య, విజయ్ కుమార్, పద్మ పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు

**గద్వాల:** నేటి నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు ఐపీఎస్ జిల్లా కేంద్రంలోని పరీక్షలు జరుగుతున్న విశ్వేశ్వరయ్య మెమోరియల్ హైస్కూల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రాలను సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎక్కడ కూడా ఏలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలి అని పోలీసు అధికారులను ఆదేశిం చారు అలాగే పరీక్షా కేంద్రాలలోనికి సెల్ఫోన్లు ఎలక్ట్రానిక్ పరిక రాలను అనుమతించకూడదని దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు జిల్లా ఎస్పితో పాటు డి.ఎస్పి.వై.మోగిలయ్య పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ ఉన్నారు జిల్లా పోలీస్ కార్యాలయం జోగులాంబ గద్వాల్ జిల్లా



## అంగన్వాడి కేంద్రాలలో నూతన బోధనా పద్ధతులు అవలంబించాల్సిన అవసరం ఉంది: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి కలెక్టరేట్లో ఐసిడిఎస్, అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ల ఆధ్వర్యంలో 9 వ పూర్వ బాల్య సంరక్షణ, విద్య విద్యపై జిల్లా స్థాయి సదస్సు. అంగన్వాడి టీచర్లు అవలంబిస్తున్న నూతన బోధనా పద్ధతుల పై చర్చ. సదస్సుకు హాజరైన జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టుల టీచర్లు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలలో నూతన బోధనా పద్ధతులను అవలంబిస్తూ పూర్వ బాల్యదశ విద్యార్థులకు సులువుగా వివిధ అంశాలలో పరిజ్ఞానం కలిగించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిదవ పూర్వ బాల్య సంరక్షణ మరియు విద్య వార్షిక సదస్సు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టుల నుంచి సుమారు 350 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్లు అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతుల పరిశీలనను వాటి ఆధారాలు అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి, ఆయా విషయాలపై చర్చించడానికి అంగన్వాడీ టీచర్లు అందరికీ అవకాశం కల్పించాలని ఉద్దేశంతో, గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సులో చర్చించిన విషయాలు నూతన పాఠ్యప్రణాళిక అమలు చేయడంలో అంగన్వాడి టీచర్లు పాటిస్తున్న ఉత్తమమైన పద్ధతులు వాటి వలన పిల్లల అభివృద్ధిలో కలిగిన మార్పులు ఆధారంగా నూతన సిలబస్ ను, ప్రీస్కూల్ కార్యక్రమాల నిర్వహణలో అంగన్వాడీ టీచర్లు గమనించిన మార్పుల ను ఈ సదస్సులో చర్చించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పిల్లలలో జిజ్ఞాసను, సాంస్కృతిక అభివృద్ధిని పెంపొందించడానికి అంగన్వాడి టీచర్లు కల్పించిన అవకాశాలు వాటి ఫలితాలపై ఈ సదస్సులో చర్చించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల మధ్య సమన్వయం కొరకు పాటించిన ఉత్తమ పద్ధతులు దాని ఫలితంగా పూర్వ ప్రాథమిక విద్య నిర్వహణలో, వచ్చిన మార్పులు, ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని అధిగమించడానికి అవలంబించిన పద్ధతులు అంగన్వాడీ టీచర్లు కేంద్రంలో లేనప్పుడు హెల్పర్లు పిల్లలతో కృత్యాలను నిర్వహిస్తున్న విధానం పై చర్చించారు .ఈ సందర్భంగా ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టు నుండి టీచర్లు రాసిన వ్యాసాలు నుండి ఎనిమిది టీచర్లు తమ వ్యాస రూప ప్రతిపాదనల పేపర్ ప్రజెంటేషన్ చేశారు. 18 మంది టీచర్లు పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు .నలుగురు టీచర్లు చర్చా కార్యక్రమం ద్వారా తాము అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ఇతర టీచర్లతో పంచుకున్నారు. ఈ సదస్సు ద్వారా అంగన్వాడీ టీచర్లకు నూతన పాఠ్యప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంలో మెరుపులు విద్యార్థుల అభివృద్ధికి కల్పించాల్సిన అవకాశాలు మరియు హెల్పర్ల తో ఏ విధంగా సమన్వయం చేసుకోవాలి అనే విషయాలపై మంచి అవగాహన ఏర్పడింది. వీటితోపాటు ఐదు ప్రాజెక్ట్స్ నుండి టీచర్లు తయారు చేసిన మరియు అంగన్వాడీలో పిల్లలు ఉపయోగిస్తున్న మెటీరియల్ను కూడా ప్రదర్శించారు. సదస్సును ఉద్దేశించి రాష్ట్ర ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ ఆన్లైన్ ద్వారా వర్చువల్ పద్ధతిలో తమ సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమములో ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ ఆర్జేడి శ్రీమతి మోతి, జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి లలిత కుమారి, జిల్లాలోని సి డి పి ఓ లు, సూపర్ వైజర్స్, ఐదు ఐసిడిస్ ప్రాజెక్ట్స్ నుండి దాదాపు 350 మంది అంగన్వాడి టీచర్లు, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సభ్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

## బంట్వారంలో ప్రశాంత వాతావరణంలో జరిగిన పదో తరగతి పరీక్షలు





**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 21 బంట్వారం:** బంట్వారం మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం రోజు మొదటి రోజు మొదటి లాంగ్వేజ్ పరీక్ష విజయవంతంగా జరిగింది సెంటర్ లలో మొత్తం విద్యార్థుల సంఖ్య 201 కి 201 విద్యార్థులు హాజరైయారని ఎలాంటి అవంచానియమైన సంఘటనలు మరియు మాస్ కాపింగ్ జరగలేదని. పరీక్షకు 20 నిమిషాలు ముందుగానే విద్యార్థులు హాజరయ్యారని పరీక్ష కేంద్ర యజమాని తెలిపారు, అనంతరం సెంటర్ పరిధిలోని 100 నుంచి 200 మీటర్ వరకు, 144 సెక్షన్ నిర్వహించామని ఎస్ఐ, శ్రీశైలం యాదవ్ తెలిపారు, సెంటర్ దగ్గర ఎవరైనా చట్టానికి ఎవరైనా వ్యతిరేకంగా ప్రయత్నిస్తే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు సెంటర్ చుట్టుపక్క జిరాక్స్ సెంటర్లు, మరియు కిరాణా దుకాణంలో వివిధ దందాలను జరుపుకునే యజమానులకు ఎగ్జామ్ జరుపుతున్న ముందు రోజే ఎగ్జామ్ సమయంలో కిరాణా దుకాన్లు జిరాక్స్ షాపులు అన్ని బంద్ చేయాలని షాప్ యజమానులకు తెలియజేయడం జరిగిందని, ఎగ్జామ్ ముగిసింది దాకా ఇలాంటి కిరాణా షాపు మరి దందాలు తెలవద్దని ఆయన సూచించారు, ఆదర్శ పాఠశాలను సందర్శించిన కోట్పల్లి ఎంఈఓ చంద్రప్ప , ప్రశాంత వాతావరణంలో ఎగ్జామ్ జరుగుతుందని ఆయన మా మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా మా ప్రతినిధితో ఎస్ ఐ శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, ఎగ్జామ్ సమయంలో మైనర్ పిల్లలకు బైక్ ఇచ్చిన లైసెన్స్ లేకుండా బైక్ నడిపిన విద్యార్థులపై బైక్ ఇచ్చిన యజమానిపై, ముందుగా బైక్ యజమానిపై తప్పనిసరి చర్యలు ఉంటాయని , వివిధ గ్రామాల నుంచి ఎగ్జామ్స్ హాజరైతున విద్యార్థులు తమ ఆటోలో ప్రయాణం చేస్తున్న విద్యార్థులకు ఆటో యజమానులు ఆన్ లో డిజె సౌండ్, గాని వివిధ పోకిరి పాటలు, శబ్దాలతో డ్రైవింగ్ చేస్తే,ఆటో సీల్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు,

## సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ సిబ్బందితో కలెక్టర్ సమీక్ష పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా , నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ ఇంజనీర్లు, మున్సిపల్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. శుక్రవారం మిషన్ భగీరథ ఇంజనీర్లు , మున్సిపల్ కమిషనర్లతో కలిసి పట్టణం లోని డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద సమీక్ష సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు ముఖ్యంగా వేసవిలో నీటి ఎద్దడి సమస్య ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో నీటి అవసరాలకు అనుగుణంగా తగినన్ని వాటర్ ట్యాంకులను సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రత్యామ్నాయ నీటి వనరులను ఉపయోగించి పట్టణం , గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాను నిరంతరంగా కొనసాగించాలని ,జిల్లా లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు . పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించడమే కాకుండా, నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అమృత జల్ 2.0 పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ పరిశీలించారు. పట్టణ ప్రజలకు ప్రతి రోజు తాగునీరు సరఫరా చేసే విధానాన్ని , రాజంపేట ఫిల్టర్ బెడ్‌ను సందర్శించి వాటర్ క్లీనింగ్ ప్రక్రియ, నీటి నిల్వ వివరాలను అడిగితెలుసుకున్నారు . మిక్సింగ్, క్లోరినేషన్ ప్లాంట్ల నిర్వహణపై సమగ్ర అవగాహన కలిగివుండాలని అన్నారు . సంగారెడ్డి పట్టణంలో సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా, వేసవి కాలంలో పట్టణ పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరాతో పాటు పట్టణంలోని పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్, ఈ ఈ విజయలక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఎస్ సి వి కె చవాన్ , మునిసిపల్ డిప్యూటీ ఇంజనీరింగ్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ , పబ్లిక్ హెల్త్ అధికారి కృష్ణ మోహన్ , ఏ ఈ రఘువీర్ , అద్దికారి అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా అభివృద్ధి చేయాలి

- రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్‌ని కలిసిన వికారాబాద్ జిల్లా ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులు , కాంటెస్ట్ ఎమ్మెల్యేబీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్



**వికారాబాద్ జిల్లా :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి, వికారాబాద్ జిల్లా అభివృద్ధి గురించి విన్నవించడం జరిగింది. వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రివర్యులు మరియు అసెంబ్లీ స్పీకర్ గా మీ రు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు చాలా సంతోష దాయకం. హైదరాబాద్ పట్టణానికి ఆనుకుని కూతవేటు దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లాలో అభివృద్ధి లేక ముఖ్యంగా పల్లె ప్రాంతాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని స్పీకర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వికారాబాద్ జిల్లా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భాగంగా ఉన్నప్పుడు నాయకులు అభివృద్ధి చేయలేదని ప్రజలు వాపోతున్నారు. ఇంతకుముందు కూడా అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రివర్యుల వారికి వివరించడం జరిగింది. దయచేసి స్పీకర్ గారు మరియు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు తమ సొంత జిల్లాను పట్టించుకొని అన్ని విధాల అభివృద్ధి చేయాలని స్పీకర్ గారిని కోరడం జరిగింది. వికారాబాద్ జిల్లాలో సుమారుగా 75% రోడ్లన్నీ అధ్వానంగానే తయారై యాక్సిడెంట్లు జరుగుతున్నాయిబాలింతలు వయోవృద్ధులు దవాఖానకు వెళ్లాలంటే కష్టంగానే ఉంది. ముఖ్యంగా పల్లెటూరు రోడ్లు అభివృద్ధి చేయడం అత్యవసరం. రోడ్లు బాగు చేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరడం జరిగింది. వేసవి కాలంలో కూడా నీటి ఎద్దడి రావచ్చు దయచేసి త్రాగునీటి కరువు రాకుండా ప్రజలను కాపాడి నీటి సరఫరా పెంచి వృద్ధిపరచాలని కోరడం జరిగింది పల్లెల్లో విద్యావ్యవస్థ కుంటుపడింది. పాఠశాలలో ఉపాధ్యాయుల సరైన దామాషా పద్ధతులో లేక సరి అయిన వసతులు లేక బాల బాలికలకు ఇబ్బందిగా ఉంది. విద్యార్థులు లేక కొన్ని స్కూళ్లు కూడా మూత పడి ఉన్నాయి. మండల స్థాయి వరకు వరకు కూడా ప్రైవేటు పాఠశాలలున్నందున ఫీజులు చెల్లించడం పేదలకుతలకు మించిన భారంగా అయింది. బాల బాలికలకు సరైన వసతులు లేవు. బాలికలకు మూత్రశాలలు మరుగుదొడ్లు లేక చదువు మానేస్తున్నారు ప్రజా సమస్యలు నాయకులు పట్టించుకోవడం లేదని ప్రజలు గోడు వెళ్ళబోసుకు ంటున్నా రు. విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు . బాలికలకు బాత్రూం మూత్రశాలలు లేక కూడా బాలికల విద్యకు విఘాతం కలుగుతుంది దామగుండం డిఫెన్స్ ప్రాజెక్టులో కోల్పోయిన భూములు ,ఉపాధి పేదలకు ఏదో విధంగా ఉపాధి కల్పించి సహాయం చేసి పొట్టకూటికి జరుగునట్లు చూడాలని కోరడం జరిగింది. దామగుండం అడవిలో ఉన్న పండ్లు ఫలాలు మిగతా వి ఉపాధి లాగా లభించేది. దయచేసి పేదల జీవనోపాధికి ఉపాధి గురించి ఆలోచించండి. పర్యాటక ప్రాంతం వలె అనంతగిరిని అభివృద్ధి చేసి దేవాలయాన్ని మరియు ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే పర్యాటకులు మన రాష్ట్రం వాళ్లే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ వాళ్లు కూడా రావటానికి ఆస్కారం ఉంది దయచేసి పద్మనాభ స్వామిటెంపుల్ అనంతగిరిని అభివృద్ధి పరచాలని స్పీకర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. విద్యా వ్యవస్థ వైద్య వ్యవస్థ పేదలకు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నారు వైద్య సాయం విషయంలో తమరు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వచ్చి మండల్ లెవెల్లో వైద్యం అందినట్లు ఆరోగ్య కేంద్రాలు ఆధునికరించాలని medicin మందులుఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని కోరడం జరిగింది. విద్య వైద్యం ఉపాధి మరియు సామాజిక సంక్షేమ ఫలాలు పేదలకు అందునట్లు తమరు సహాయం చేయాలని విన్నవించడం జరిగింది. వయోవృద్ధులకు సమయానికి పెన్షన్ ఇవ్వాలని గ్రామాలను బాగు చేయాలని కోరుతూ, స్పీకర్ గారిని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధానికి దగ్గరలో ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోలేదు. వికారాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో చేరునట్లు తమరు శాయశక్తుల కృషిచేసి ముఖ్యమంత్రి వారి సహకారంతో వికారాబాద్ జిల్లాను అభివృద్ధి చేయాలని స్పీకర్ గారి నివాసములో కలిసి మనవి చేయడం జరిగింది. స్పీకర్ గారిని కలిసిన వారిలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అధ్యక్షులు అశోక్ యాదవ్ గొర్ల కాపరుల అధ్యక్షులు మధు యాదవ్ అభిమానులు పెద్దలు పాల్గొని స్పీకర్ గారికి వికారాబాద్ జిల్లా అభివృద్ధి గురించి విన్నవించడం జరిగింది. గౌరవనీయులైన స్పీకర్ గారు పాజిటివ్ గా స్పందించి పూర్తి సహాయం చేస్తానని ముఖ్యమంత్రి గారికి మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

# దళితులను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా కాంగ్రెస్ నేత శివ చౌదరి...

- మూడు ఎకరాల భూమి దళితులకు ఇస్తామని నమ్మించి నట్టేట ముంచలేదా
- దళిత ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి నయవంచన చేసింది ఎవరు
- తెలంగాణ సమాజానికి పట్టిన చీకటి బిఆర్ఎస్ పార్టీ
- చీకటిని చీల్చి వెలుగులోకి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు పట్టం కట్టారు..
- అధికారం పోవడంతో పిచ్చెక్కినట్లు అది ఓర్వలేక చిరాకులు ఆవాకులు...
- కల్లు తాగిన కోతి లాగా తయారయింది బిఆర్ఎస్ పరిస్థితి...

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** దళిత ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను నమ్మించి నట్టేట ముచ్చింది కేసీఆర్ కాదా అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివ చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి బిఆర్ఎస్ పార్టీ పట్టిన చీకటిని తొలగించి కాంగ్రెస్ ప్రభుత్వనికి పట్టం కట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి రేషన్ కార్డులు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధువు వంటి సంక్షేమ పథకాలు ఆశ చూపించి మోసం చేయలేదా ఈ విషయం నీకంటే బాగా తెలిసిన వాళ్ళు ఎవరు అని కుకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ప్రశ్నించారు. మీరు నిజాయితీగా ప్రజలను మోసం చేయకుండా ఉండింటే మీరే అధికారంలోకి వచ్చి ఉండేవారు కదా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు పట్టం కట్టారో ఇంకా మీకు అర్థం కాలేదా అని ఏదేవా చేశారు. ఎమ్మెల్యే కృష్ణారావు ఊకదంపుడు ప్రచారాల వల్ల ప్రజలు నమ్మలేని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ నీ రాజకీయాల్లోకి



తీసుకువచ్చింది తానే అని చెప్పుకోవడం నీతిమాలిన రాజకీయానికి పరాకాష్ట అని సంబోధించారు. మీ నాయకులు చెప్పిన ఒత్తిత్తి మాటలు విని గాలిలో కాళేశ్వరం ప్రాజెక్టు లాంటి మాటలు మూటలు కట్టుకోకండి అవి కూలిపోతాయి అంటూ బదులిచ్చారు. ఏదైనా వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ను ఓడించడం మీ నాయకులు, మీరు వంద ప్రదక్షిణలు చేసిన ఓడించలేరని ఈ సంగతి గుర్తు పెట్టుకోవాలని అభిప్రాయపడ్డారు. బండి రమేష్ గెలుపు నల్లేరుపై నడికేనని ఈ సందర్భంగా కొనేయాడారు. బండి రమేష్ ను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ పార్టీలో ఎవరికి లేదని బిఆర్ఎస్ పార్టీలో బండి రమేష్ చేసిన సేవలు మీరు మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా మాట్లాడేటప్పుడు ఎవరు ఎటువంటి వ్యక్తులు ఒక్కసారి ఆలోచించి మాట్లాడాలని ఎమ్మెల్యే కృష్ణారావుకు, ఆయన అనుచరగణానికి శివ చౌదరి ఘాటుగా బదిలించారు.

# ఫరూఖ్ విజయాలలో... ఆమె కీ రోల్

- బయటకు రాకుండానే డైరెక్షన్
- ప్రజలకు యిష్టంలేని పనులు ఒప్పుకోదు
- మంత్రికి తెలియకుండా ఎన్నో మంచి పనులు
- ఫరూక్ ఒడి దుడుకుల సమయం లో గట్టి అండ
- ఫిరోజ్ తో కలిపి గత ఎన్ని కల్లో సూపర్ ఉమెన్ ప్లాన్స్

**నంద్యాల ప్రతినిధి:** ప్రస్తుత రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ రాజకీయ విజయాలలో శుక్రవారం అల్లా దగ్గరికి వెళ్ళిన ఆయన సతీమణి షహనాజ్ కీ రోల్ ప్లే చేశారని విశ్లేషకులు అంటున్నారు. 40 ఏళ్లుగా ఎన్నో ఒడిదుకులు ఎదుర్కొన్న ఫరూక్ కు ప్రతిసారి ధైర్యం ఇస్తూ రాజకీయల్లో వెనుకడుగు వేయలేదు అంటె అది షహనాజ్ తీసుకున్న నిర్ణయాలు అని ఆయన తో రాజకీయం చేసిన ఫ్రెండ్స్ జనాస్త్రం తో పేర్కొంటూన్నారు. 40 ఏళ్ల ఫరూక్ రాజకీయ జీవితంలో,ఎక్కడ విమర్శలకు తావులేని విదంగా



ఆయనతో జీవితం గడిపిన షహనాజ్ యేదాది నుంచి మృతువు తో పోరాటం జరిపి రంజాన్ మాసంలో మృతి చెందడం ఆమె చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నారు. సమాజంలో ప్రజలు ఇష్టపడని పనులు ఇంట్లో ఎవ్వరూ చేసిన ఒప్పుకోరని వాటిని సవరించుకొనే వరుకు పట్టువీడరని, ఫరూక్ అనుచరులు జనాస్త్రం తో పేర్కొంటున్నారు. ఫరూక్ బై పాస్ చేసుకున్నప్పుడు,కరోనాతో బాధ పడినప్పుడు డాక్టర్లతో పోటీపడి ఫరూక్ కు సేవలు చేశారని విశ్లేషకులు అంటున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫరూక్ కు తెలియకుండా ఆయన తనయుడు ఫిరోజ్ కు డైరెక్షన్ ఇస్తూ ముందుకు నడిపించారని కూడా పలువురు ఫరూక్ ఫ్యాన్స్ అంటున్నారు. మొత్తం మీద ఫిరోజ్ ను తండ్రి కి తగ్గ తనయుడు చేయడంలో కీలక పాత్ర పోషించారనే చర్చ కొనసాగుతున్నది. మొత్తం మీద ఫరూక్ రాజకీయ జీవితం లో సూపర్ ఉమెన్ గా కొనసాగిన షహనాజ్ మరణం కుటుంబం కు తీరని లోటని పలువురు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అంటున్నారు.

## మంత్రి ఫరూక్‌ను పరామర్శించిన శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి





**నంద్యాల ప్రతినిధి :** రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎం.డీ. ఫరూఖ్ సతీమణి షెహనాజ్ శుక్రవారం తీవ్రమైన అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసు కున్న శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి హైదరా బాద్‌లోని మంత్రి ఫరూక్ నివాసానికి వెళ్లి, షెహనాజ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరంమంత్రి ఫరూక్ ను ప రామర్శించివారికుటుంబసభ్యులకుప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఉద్యమ నిర్మాణదక్షుడు అప్పారి: యుటిఎఫ్

**డోన్ ప్రతినిధి, 21:** ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించడానికి తన వ్యక్తిగత జీవితాన్ని,తన 14 సంవత్సరాల ఉపాధ్యాయ జీవితాన్ని తృణప్రాయంగా వదిలేసిన మహొన్నత నాయకుడు అప్పారి వెంకట స్వామి అని యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, జన విజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి, జిల్లా గౌరవ అధ్యక్షులు బివై సుబ్బరాయుడు,జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి,డోన్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్,ప్యాపిలి మండల అధ్యక్షులు రమేష్ నాయుడు, క్రిష్ణగిరి మండలాధ్యక్షులు రామ్మూర్తి , యుటిఎఫ్ సీనియర్ నాయకులు లతీఫ్ కొనియాడారు. అమరజీవి అప్పారి వెంకట స్వామి గారి 23వ వర్ధంతి సందర్భంగా యుటిఎఫ్ డోన్ ప్రాంతీయ కార్యాలయంలో ముందుగా అప్పారి చిత్రపటానికి నరసింహుడు,మాణిక్యం శెట్టి,సుబ్బారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి లక్ష్మయ్య వారసత్వంతో ప్రాథమిక ఉపాధ్యాయ ఫెడరేషన్ లో 1968 లో చీలికలు వచ్చిన సందర్భంలో చారిత్రక అవసరంగా యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావం జరిగిందని,సంఘం ఏర్పాటు చేయడంలో అప్పారి ప్రధాన భూమిక పోషించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులకు సంఘాన్ని మరింత దగ్గర చేర్చే ఉద్దేశ్యంతో ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రారంభించడం జరిగిందని



సంఘం ఏర్పడిన తర్వాత మరుసటి సంవత్సరం లోనే ఎమర్జెన్సీ వచ్చినా లెక్క చేయక అధ్యాపక దర్శిని లాంటి పుస్తకాలు కూడా ప్రచురించడం జరిగిందని పేర్కొన్నారు. ఉద్యమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విస్తరింప చేయాలనే ఉద్దేశంతో అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అప్పారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు యుటిఎఫ్ సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, ప్రసాద్, బాల రంగారెడ్డి, సుంకన్న, శంషాద్ బేగం, అంజనప్ప, రఘునాయక్, చంద్రమోహన్, శ్రీనివాసులు, మధు, రామాంజనేయులు, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# సమష్టిగా క్షయవ్యాధిని నివారిద్దాం: జిల్లా కలెక్టర్ రాజకుమారి

- క్షయవ్యాధి నివారణ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**నంద్యాల ప్రతినిధి :** సమష్టిగా క్షయవ్యాధిని నివారిద్దామని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు . శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతుల మీదగాజాతీయ క్షయ నివారణాకార్యక్రమములో భాగంగా ఈ 24 న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవముజరుపుకుంటున్న సందర్భంగా క్షయవ్యాధి నివారణ పోస్టర్లు ఆవిష్కరించారు. జిల్లా వైద్యాధికారిడా. వెంకటరమణ , జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టిబిఅధికారి డాక్టర్ శారదా బాయి , జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్మల్లేశ్వరి , డిసి హెచ్ ఎస్ డాక్టర్ జఫరుల్లా మరియువివిధ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవాళిని పట్టి పీడిస్తున్న భయంకరమైన వ్యాధుల్లో క్షయ ఒకటని,రెండు వారాలకు మించి దగ్గు, ఆయాసం, రాత్రి వేళల్లో జ్వరం, బరువు తగ్గుట, ఆకలి మందగించడం, కఫంలో రక్తం పడుట, ఛాతీనొప్పి, రాత్రి నిద్రలో చెమటపట్టడం మొదలైనవి ఈ వ్యాధి లక్షణాలని తెలిపారు. ఆరు మాసాల పాటు ఇంటి వద్దనే ఉండి చికిత్స తీసుకో వడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చన్నారు. ప్రతీ క్షయ రోగికి ఉచిత మందులతో పాటు, పౌష్టికాహారం కోసం నెలకు ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి అందరూ సహకరించాలని కోరారు.



# అడవుల సంరక్షణపై చైతన్యం పెంపొందించాలి

### - జాతీయ పర్యావరణ వేత్త ప్రొ.కె.పురుషోత్తం రెడ్డి పిలుపు




**హైదరాబాద్, మార్చి 21 :** అడవుల సంరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని జాతీయ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె.పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ), వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె.రామ్ గోపాల్ రెడ్డి అధ్యక్షత నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో అంతర్జాతీయ అటవీ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిం చారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి సలహాదారులు లైన్ డాక్టర్ కోమటిరెడ్డి, టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీలు అడవుల ప్రాముఖ్యతపై వివరిం చారు. డాక్టర్ ఊహ, టీసీసీ రాష్ట్ర శాఖ కార్యదర్శి హిట్టా ఉదయ శ్రీ, కో-ఆర్డినేటర్ జి.నవీన్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. అడవుల పరిరక్షణకై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియో జకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగా రావు

### - మెట్‌పల్లిలో బీసీ బిల్లు ఆమోదం పట్ల కాంగ్రెస్ నేతల సం బరాలు

**కోరుట్ల మార్చి 21:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని కల్లో ఇచ్చిన ప్రతి హామీకి తమ ప్ర భుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగా రావు అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోద ముద్ర వేసిన సం దర్భంగా శుక్రవారం కోరుట్ల నియో జకవర్గంలోని మెట్ పల్లి పట్టణం లో కాంగ్రెస్ నేతలు సంబరాలు ని ర్వహించారు. విద్యా, ఉద్యోగ ని యామకాల్లో స్థానిక సంస్థల్లో బీ సీలకు 42 శాతం రిజర్వేషన్ పెం చుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోద ముద్ర పడింది. బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోద ముద్ర పడటం ఎస్సీ వర్గీకరణ ఆ మోద ముద్ర పై పట్ల కాంగ్రెస్ నేత లు హర్షం వ్యక్తం చేశారు. మిఠాయి లు పంచుకొని సంబరాలు చేసుకు న్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు విజ యోత్సవ ర్యాలీ నిర్వహించారు. టపాసులు పేల్చి సంబరాలు జరి పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నే తలు మాట్లాడుతూ తమ ప్రభు త్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సీ ఎం రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేష న్ల పెంపునకు కృషి చేశారని అన్నా రు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెర వేర్చుతున్నందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ అధి కారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని కాంగ్రె స్ నేత రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారనితాము బాధ్యతలు చేపట్టగానే 4 ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టామని అన్నారు. బీసీ రిజర్వే షన్లు 37 శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపితే దాన్ని ఉపసంహరించు కుని 42 శాతం పెంచేందుకు కొత్త ప్రతిపాదన పంపిస్తున్నామని తె లిపారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామని తె లియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్గం గంగాధర్, అల్లూరి మహేందర్ రెడ్డి, మర్రి సహాదేవ్, యామ రాజయ్య, పిప్పేర రాజేష్, ఎండీ రజాక్, పన్నా ల మాధవ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, ప ల్లికొండ ప్రవీణ్, ఎండీ రైసొద్దిన్, వెల్మల శ్రీనివాస్, వకీల్, జెట్టి లక్ష్మణ్ పాల్గొన్నారు.



# 'హలో బీసీ..చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**● ఈ నేల 27 న ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర జరిగే బీసీల మహాధర్నాకు వేలాదిగా తరలిరండి ● బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**హనుమకొండ, మార్చి 21:** హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన హన్మకొండలోని బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయడాన్ని స్వాగతిస్తున్నా మన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జోడో యాత్ర సందర్భంగా తెలంగాణలో ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, రాష్ట్రంలో బీసీల కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచుతు అసెంబ్లీలో తీర్మానం చేయడం హార్షనీయమన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం ద్వారా ఆమోదించాలని, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ లతో ఈనెల 27న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి బీసీ విద్యార్థులు, బీసీ యువత, బిసి మహిళలు, బీసీ ఉద్యోగస్తులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాసగాని అశోక్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ అరగంటి నాగరాజ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం పద్మజా దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మెల శోభారాణి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, సులోచన, ప్రమోద తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

**● వర్గీకరణ సాధించిన ఘనత మంద కృష్ణ మాదిగదే..**

**● ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ**

**హనుమకొండ, మార్చి 21:** ఎస్సీల వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులది మాదిగ జాతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి పోరాటాన్ని నడిపిన మాదిగ జాతి నాయకుడు మంద కృష్ణ మాదిగదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. మొన్న ఎస్సీల వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా ఈరోజు లష్కర్ సింగారంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్క రాజేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన విజయోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ.. 1994 లో ఎస్సీల వర్గీకరణ కోసం రిజర్వేషన్లలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ వాటా కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పాటైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగలు చేస్తున్న పోరాటంలో పొన్నాల సురేందర్ మాదిగ నుండి మొదలు కుంటే భారతి మాదిగ వరకు ఎంతోమంది మాదిగ బిడ్డలు వర్గీకరణ కావాలని ఆత్మ బలిదానాలు చేసుకున్నారని అలాంటి మాదిగ అమరవీరులకు ఈరోజు వర్గీకరణ అయినందుకు వారికి ఘనమైన నివాళులు అర్పించి అనంతరం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడుతూ.. ఈ వర్గీకరణ విజయం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు సాధించుకున్న విజయమని ఇందులో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని కేవలం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించిందని అన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం మాదిగ జాతి 30 సంవత్సరాల పైగా అలుపెరుగకుండా పోరాటం చేసిందని , ప్రాణ త్యాగం చేశారని లాఠీ దెబ్బలు తిన్నారని ఎంతోమంది మీద కేసులు అయితే జైల్ల పాలు అయ్యారని మరియు ఎమ్మార్పీఎస్ మీద మందకృష్ణ మాదిగ మీద పాలకులు ఎంత కుట్రలు చేసినా కూడా అన్నిటిని తట్టుకొని ఈరోజు విజయం సాధించామని ఈ విజయానికి సహాయ సహకారాలు అందించిన ప్రధానమంత్రి మోడీ మొదలుకుంటే ఎమ్మార్పీఎస్ కు మద్దతుగా నిలిచిన యావత్తు సమాజానికి మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సభలకు సమావేశాలకు వచ్చిన ప్రతి మాదిగ బిడ్డకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మాదిగ జాతి పక్షాన మంద కృష్ణ మాదిగ పక్షాన చేతులెత్తి నమస్కరిస్తున్నామని కృతజ్ఞతలు చెప్తున్నామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర వరదరాజు మాదిగ, అధ్యక్షులు ఎర్ర రాము మాదిగ, డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు ఆల్వాల ఎల్లేశ్ మాదిగ , సిపిఎం నాయకులు దామెర సుదర్శన్ మాదిగ, ఎర్ర అశోక్ మాదిగ,అల్వాల కోటేష్ మాదిగ,నద్దునూరి సురేంద్ర మాదిగ,కిన్నెర సాగర్ మాదిగ,ఎర్ర నవీన్ మాదిగ,మునిగాల సుధాకర్ మాదిగ,ఆలువల విజయ మాదిగ,నమ్మక్ పాషా, పాల్గొన్నారు.



# భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతి సభలను విజయవంతం చేయండి

**● హిందు మతోన్మాద, బ్రాహ్మణీయ ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుదాం..! ● ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనిరింగ్ కళాశాల ప్రొఫెసర్ మారేడు వెంకట దాస్ ● ఉస్మానియా యూనివర్సిటీ**



**పరకాల, మార్చి 21 :** ఈ నెల 23న కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 29వరకు నిర్వహించ తలపెట్టిన కామ్రేడ్స్ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల వర్ధంతి వారోత్సవాల నేపథ్యాన్ని పురస్కరించు కొని 'గోడ పత్రిక"ను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ మారేడు వెంకట దాస్ మాట్లాడుతూ.. డెబ్బయ్ ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఉచిత విద్య, వైద్యం అందించలేని స్థితిలో ఉన్న భారతదేశం ఉన్నదని, మోడీషా నాయకత్వంలో విదేశీ కార్పొరేట్ బహుళ జాతీ కంపెనీలకు అడవులను, ఖనిజాలను ధారదాత్తం చేస్తున్నారని, కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఉరిశిక్ష అమలు క్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం అనేది తెల్ల దొరలు పోయి నల్ల దొరలు వస్తారని, వచ్చిన స్వాతంత్రం వట్టి బూటకపు స్వాతంత్రం అని వరన్నారని పేర్కొన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ ప్రజలకు అందాల్సిన రాజ్యాంగ ఫలాలు వారికీ అందడం లేదని, ఈ దేశంలో సంపన్నులు అధిక సంపన్నులుగా పేదలు నిరుపేదలుగా మారుతున్న క్రమంలో ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, మహిళలు రాజ్యాంగ బద్ధంగా వారి హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో ఆర్య బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఆర్థిక ,రాజకీయ, సామాజిక రిజర్వేషన్ల కల్పించాలని వారన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్ మాట్లాడుతూ కామ్రేడ్స్ భగత్ సింగ్,రాజు గురు, సుఖే దేవ్ ల పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకుని నూతన జాతీయ విద్యా విధానం -2020కి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని, అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేలా ప్రభుత్వాలపై పోరాటం చేయాల్సిన బాధ్యత ఈ దేశ యువతగా, విద్యార్థులుగా మనందరిపై ఉందని వారన్నారు. ఈ కార్యక్రమం లో డిఎస్ఎ రాష్ట్ర కో కన్వీనర్ గణేష్, సభ్యులు అరుణ్, అనూష, కృష్ణ, ప్రవీణ్, సాయిరామ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన సైంటిఫిక్ అధికారి (ఎఫ్)రంగ రామకృష్ణ

**● ఇదే పాఠశాలలో చదివిన రామకృష్ణను ఘనంగా సన్మానించిన ప్రిన్సిపల్, పూర్వ విద్యార్థులు**





**పరకాల, మార్చి 21:** భారత ప్రభుత్వానికి సంబందించి దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్, కల్పక్కం, తమిళనాడు రాష్ట్రంలోని అటామిక్ ఎనర్జీ విభాగం, సైంటిఫిక్ ఆఫీసర్-ఎఫ్ గా విధులు నిర్వహిస్తున్న బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థి రంగ రామకృష్ణ శుక్రవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణ ను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్, ఏ ఇ ఐ హెచ్ ఓ డి వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించడం జరిగింది. అనంతరం సైంటిఫిక్ అధికారి ( ఎఫ్ ) రంగ రామకృష్ణ మాట్లాడుతూ.. బెల్లంపల్లిలోని సీఎస్ఐ హైస్కూల్లో చదివిన అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరడం జరిగిందని, ఆరోజు కనీస సౌకర్యాలు లేకున్నా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 90% ఉత్తీర్ణత సాధించానని, ఆ తరువాత ఉన్నత చదువులు చదివి దేశానికి సేవ చేసే స్థాయికి ఎదగడానికి పునాది ఈ కళాశాలని కళాశాల లోని అప్పటి జ్ఞాపకాలని విద్యార్థులతో పంచుకోవడం జరిగింది.. ప్రస్తుతానికి వారు చేస్తున్న పని గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది, మూడు సంవత్సరాలు కష్టపడి కోర్సులు పూర్తిచేస్తే, 30 సంవత్సరాలు జీవితంలో వెనుకకు చూడకుండానే జీవితం కొనసాగించవచ్చని అన్నారు. కళాశాల విద్యార్థులకు అవసరమైనప్పుడు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్ మాట్లాడుతూ.. ఇక్కడ చదివిన విద్యార్థి దేశానికి సేవ చేసే సైంటిఫిక్ అధికారిగా బాధ్యతలు చేపట్టడం చాలా గర్వకారణంగా ఉందని వారిని కొనియాడారు. ఇలాంటి మౌలిక సదుపాయాలు లేకున్నా ఈ స్థాయికి ఎదగడం సంతోషం వ్యక్తపరిచారు. విద్యార్థులకు ఒక మోటివేటర్ గా వీరి జీవితం ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్, పూర్వ విద్యార్థి సామాజిక కార్యకర్త రంగా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో అక్రమంగా మొరం తరలించే టిప్పర్ను స్వాధీనం చేసుకున్న పరకాల పోలీసులు

**పరకాల, మార్చి 21 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రామగుండాలపల్లి గ్రామం నుండి ఎలాంటి అనుమతి లేకుండా మొరం ను తీసుకొని రవాణా చేస్తూ పరకాలకు తరలించే క్రమంలో పోలీసులు పరకాల అంబేద్కర్ సెంటర్ వద్ద ఆపి విచారించగా మొరంకు అనుమతి మరియు లైసెన్స్ లేకుండా అశోక్ లేలాండ్ ts 03 uc 3937 వాహనం ను ఓనర్ కం డ్రైవర్ అయినా పోలేపల్లి చెన్నారెడ్డి నరసింహ పల్లి గ్రామం అయినవోలు మండలం హనుమకొండ జిల్లా పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి మొరం లోడుతో వెళ్తున్న వాహనాన్ని స్వాదినపరుచుకున్నారు.

# గంగాధర నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వంశీకృష్ణ



**గంగాధర, మార్చి 21 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా జి. వంశీకృష్ణ శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ యువత మాదాకద్రవ్యాలు అలవాటు కాకుండా తల్లిదండ్రులు గమనించాలని కోరినారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదము అక్రమ మాధ్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై జి. వంశీకృష్ణ కు శుభాకాంక్షలు తెలిపినారు

# ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

**● పరకాల డిపో మేనేజర్ రవిచందర్**



**పరకాల, మార్చి 21:** శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో వచ్చే ఏప్రిల్ 6వ తేదీన జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ కోటిగోటి తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే డెలివరీ చేయనున్నట్లు పరకాల డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. శుక్రవారం పరకాల డిపోలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కొంగు బంగారంగా కోర్కెలు తీర్చే ఆదర్శ మూర్తుల శ్రీ రామ నవమి నాడు జరిగే కళ్యాణ తలంబ్రాల కోసం భక్తులు ముందుగా బుకింగ్ చేసుకోవాలని కోరారు. పరకాల బస్టాండ్ లోని టి.జి.యస్. ఆర్.టి.సి లాజిస్టిక్ కౌంటర్ లో బుకింగ్ సౌకర్యం కలదని తెలియజేశారు. ఒక్క తలంబ్రాల ప్యాకెట్ ధర రూ.151 గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అందులో రెండు ముత్యాలు కూడా ఉంటాయని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9154298764, 8801048382 నంబర్లను సంప్రదించాలని కోరారు. స్వామి వారి కళ్యాణం అనంతరం కార్గో ఏజెంట్ ద్వారా తలంబ్రాలను భక్తుల ఇంటికి చేరవేస్తామని పేర్కొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ నిరు పేదల పాలిట వరం: మండల అధ్యక్షులు నిమ్మ రమేష్



**టేక్మాల్, మార్చి 21 :** కల్యాణ లక్ష్మి /. సీఎం సహాయనిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం లాంటిదని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్. సీనియర్ నాయకులు మాన్ కిషన్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 10 లక్షల 14 వేల 500 ల విలువగల సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. అదేవిధంగా 25 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి. షాది ముబారక్. ద్వారా మంజూరైన 25 లక్షల 02 వేల 900 ల పిలువ గల చెక్కులను తహసిల్దార్ తులసీరామ్. ఆర్ ఐ సాయి శ్రీకాంత్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్. సీనియర్ నాయకులు మాన్ కిషన్. జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ. మల్లారెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి. భక్తుల కిషోర్. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ రెడ్డి. యువజన మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్. డైరెక్టర్లు నరసింహారెడ్డి. పాపయ్య. రాజేష్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**- ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జి.వినోద్ కుమార్**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మార్చి 21:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ కులాలకు చెందిన అర్హులైన విద్యార్థుల నుంచి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్ కుమార్ అన్నారు. ఇప్పటి నుంచి వచ్చే నెల ఏప్రిల్ 19 వరకు దరఖాస్తు చేసుకోవ చ్చని, విద్యార్థులు ఇ-పాస్ వెబ్సైట్ ద్వారా తమ దరఖాస్తులను పంపుకోవచ్చన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

## మధురానగర్ గ్రామ తాపీమేస్త్రి, సెంట్రింగ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో. ..



**గంగాధర మార్చి 21:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ గ్రామ తాపీమేస్త్రి , సెంట్రింగ్ కార్మిక సంఘం ప్రభుత్వ వైద్యాశాలలో సంవత్సరానికి ఒక మేస్త్రీ మరియు ఒక లేబర్ ను ఇచ్చి ఉచితంగా పనిచేయించడానికి నిర్ణయించింది.ప్రజలకు మెరుగైన సేవలను అందజేయాలని కోరుకుంటూ ఇట్టి పత్రాన్ని సంఘ సభ్యులు ప్రధాన వైధులకు శాలువా కప్పి అందజేశారు. ఈ తరుణంలో వైద్యులు మాట్లాడుతూ "మాకు ఫ్రీగా కావాలి అనే ఈరోజుల్లో" మీము ఉచితంగా పనిచేస్తాము అని ముందుకు వచ్చినందుకు ప్రభుత్వం గర్వపడేలా మధురానగర్ మేస్త్రీలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రశాంలు తెలియజేసారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు..

**- బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్..**





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి 21 మార్చి:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ అన్నారు. బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శు క్రవారం రాత్రి ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మనిషి తమ జీవిత సౌధాల్ని, సత్యం , ధర్మం, న్యాయం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపవాసాలు ఎంతో దోహదపడతాయని , మానవతా విలువలతో మనిషిని మహోన్నతుడుగా మారాలనేదే ఉపవాసాల అసలు ఉద్దేశమని, అందుకే రంజాన్ పవిత్ర మాసంలో ప్రతి ఒక్కరూ ఉపవాసంతో ఉంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర నాయకులుబల్బీర్ సింగ్ జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్ , జిల్లా బాధ్యులు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎస్ఐగా మామిడాల సురేందర్




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 21:** కరీంనగర్ జిల్లా: చొప్పదండి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా మామిడాల సురేందర్ శుక్రవారం రోజున బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని వివిధ సమస్యలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ముందుకెళ్తానని ముఖ్యంగా మాదకద్రవ్యాలపై దృష్టి పెట్టి మండల ప్రజలకు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజల మన్ననాలను పొందుతానని అన్నారు. కరీంనగర్ పట్టణంలో వన్ టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ గా విధులు నిర్వహించారు. బదిలీపై చొప్పదండికి మామిడాల సురేందర్ వెళ్లారు.

## బడ్జెట్‌లో దాదాపు ఎనిమిది వందల కోట్లు కరీంనగర్‌కు కేటాయిస్తే గంగులకు కళ్లు కనిపిస్తలేవా?

**● గంగులా నువ్వు బద్దలు కొట్టాల్సింది రెగ్యులేటరీ గేట్లను కాదు కేసీఆర్ ఫామ్ హౌస్ గేట్లను.. ● సుధా చైర్మన్ కోటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్,మార్చ్21:** లక్షల కోట్ల అప్పులకు కారణమైన మీరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తారా..?వాస్తవాలు వక్రీకరించి మాట్లాడితే పుట్టగతులుండవు ,ప్రభుత్వాన్ని బదనాం చేయడం పైనే బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ధ్యాసజిల్లా సమగ్రాభివృద్ధికి మంత్రులు,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మేమంతా కలిసి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నాముగతంలో సాగు,తాగునీరు అందక రైతులు, ప్రజలు అల్లాడుతుంటే పట్టించుకున్న పాపాన పోలేదు ..?జిల్లాలో సాగునీరుకు,త్రాగునీరుకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ ల సంక్షేమం కోసం బడ్జెట్లో 75 వేల కోట్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.రాజీవ్ యువవికాసం ద్వారా 5 లక్షల మందికి రుణాలు ఇవ్వబోతున్నాం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పింకు చొక్కాలకే పథకాలు వర్తించాయి,కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకత పాటిస్తుంది.

## సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేసవి పని వేళలు మార్చాలి...

**● ఆర్ జి వన్ జనరల్ మేనేజర్‌కి వినతిపత్రం అందించిన కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్**






**రామగుండం,మార్చి21:** మార్చి నెలలోనే వేసవి ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున సింగరేణిలో ఆర్ జీ (1) డివిజన్ లోపనిచేస్తున్న అన్ని ఏరియాలో ఉన్న సివిల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలని కోరుతూ ఆర్ జీ (1) ఆఫీస్ చాంబర్లో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే పని వేళలు మార్చాలని అన్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు విధులు నిర్వహించాలని ముఖ్యంగా సివిల్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఈ పని వేళలు మార్చాలని కోరారు. అలాగే అన్ని విభాగాల కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు కూడా పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో అగోమ్య చరణంలో కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు ఉన్నాయని ఈనాడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీతాలు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని తక్షణమే కార్మికుల వేతనాలు పెంచే విధంగా యాజమాన్యం చొరవ చూపాలని సందర్భంగా కోరారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

**● జిల్లాలో 99.91%, బయ్యారం మండలంలో 100% శాతం హాజరు**



**మహబూబాబాద్/బయ్యారం మార్చ్ 21:** జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి పరీక్ష కేంద్రలలో ఉదయం 9.30 నుండి12.30 సమయం వరకు జరిగిన పరీక్షల మొదటి రోజున జిల్లా వ్యాప్తం గా 8183 విద్యార్థులకు గాను పరీక్షలకు హాజరైన వారి సంఖ్య 8176 కాగా 7 గైహాజరయ్యారు, 99.91, శాతం నమోదు అయ్యింది, బయ్యారం మండల విద్యాశాఖ అధికారి దేవేంద్ర చారి తెలిపిన వివరాలు ప్రకారం ఈ పరీక్షలకు మండల వ్యాప్తంగా ఏడు పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు 95 మంది బాలురు, 77 మంది బాలికలు మొత్తం 172 మంది 100 శాతం విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మొబైల్ ఫోన్లను అనుమతి లేదని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. పరీక్ష కేంద్రాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేసినట్లు విద్యార్థులకు ఎటు వంటి ఆటంకాలు లేకుండా పదవ తరగతి పరీక్షలకు ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా, ఒత్తిళ్లకు లోను కాకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు వ్రాసి 100కు 100% ఉత్తీర్ణత సాధించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో పరిక్షా సరళిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.



## రైతు రాజ్యమే వారి సమస్యలకు పరిష్కారం "జస్టిస్ చంద్రకుమార్"



**హైదరాబాద్ మార్చి 21 :** రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఓర్సు ఇంద్రసేనా అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌ" జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అధితిగా పాల్గొని ప్రసంగిస్తూ...రాష్ట్రంలో నీటికొరతతో పంటలు కోతకు వచ్చే సమయానికి పంటలు ఎండిపోతున్నాయి, దీనితో రైతులు తీవ్రమైన ఆవేదనతో వున్నందున తక్షణమే ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు. %ణతీ% స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి సరియైన గిట్టుబాటు ధరను ఇవ్వాలి, రైతుల ఆత్మహత్యలను నివారించాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రభుత్వాలు కల్తీ విత్తనాల పరిశ్రమలపై ఉక్కుపాదం మోపి, కల్తీ విత్తనాల తయారీ దారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రైతుల నుండి ఎట్టి పరిస్థితుల్లో ఫార్మా కంపెనీల కోసం భూసేకరణ చేయరాదు, ఒకవేళ భూసేకరణ తప్పని పరిస్థితిలో చేయాల్సి వస్తె భూసేకరణ చట్టం 2013 ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం భూసేకరణ చట్టం 2013 కు చేసినటువంటి రైతుల భూములు పరిశ్రమలకు ఎలాంటి అంగీకారం లేకుండానే పరిశ్రమలకు అప్పగిం చాలనే సవరణలను వెంటనే రద్దు చేయాలన్నారు. రైతు సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే భావ సారూప్యంగల ప్రజాసంఘాల తో, రాజకీయ పార్టీలతో కలిసి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబం వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం, మాంధా పురం గ్రామానికి చెందిన గంధం లక్ష్మీ కుటుంబానికి జస్టిస్ చంద్రకుమార్ చేతులమీదుగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాశం యాదగిరి, నైనాల గోవర్ధన్, అంబు రాథోడ్ కోల జనార్ధన్, రైతు సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి ఒంగూరు నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్నాటి మల్లేష్, రాష్ట్ర కార్యదర్శి మేడిభావి ప్రభానంద్, సోమిడి శ్రీనివాస్, ఇంద్రవెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ

**● పద్మశ్రీ మందకృష్ణ మాదిగతోనే ఫలించిన వర్గీకరణ**

**● ఎమ్మార్పీఎస్ జవహర్ నగర్ కన్వీనర్ కొమ్ము ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి పాలాభిషేకం**



**జోహార్ నగర్ మార్చి 21 :** ఆగస్టు/1/ 2024 రోజున సుప్రీంకోర్టు తీర్పుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎంఆర్పిఎస్ నాయకులు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం తెలిపినందుకు మందకృష్ణ మాదిగ తరపున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాప్రా మండల ఇన్చార్జి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ, సీనియర్ నాయకుడు కల్లేపల్లి సదానంధం మాదిగ, జిల్లా కార్యదర్శి నాగునూరి ప్రభాకర్ మాదిగ, కాప్రా మండల అధ్యక్షులు కొత్త నరేష్ మాదిగ, మాజీ అధ్యక్షులు కొయ్యడ వెంకటేష్ మాదిగ, మాట్ల శ్రీను మాదిగ కొంగర విక్రమ్ మాదిగ, నగునూరి యాదయ్య మాదిగ, కొంపెల్లి వెంకటనర్సు మాదిగ, ఎం జె ఎఫ్ నాయకులు మహంకాళి బిక్షపతి మాదిగ, రమేష్ మాదిగ, గండి నరసయ్య మాదిగ, దర్శనం యాదగిరి మాదిగ, మొగిలిపాక పరశురాం మాదిగ, బూడిద వెంకటేష్ మాదిగ, రామగిరి విజయ శంకర్ మాదిగ, వీరాంజనేయులు మాదిగ, రావురూపుల ఐలయ్య మాదిగ, గుర్రం కొమురయ్య మాదిగ, గుర్రం లక్ష్మయ్య జింక సాయిలు మాదిగ, మల్లెపాక మల్లేష్ మాదిగ, ఆశయ మాదిగ, మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ..

**● మనలో సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది**

**● ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట**





**హనుమకొండ, మార్చి 21 :** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజున ఖాజీపేట దర్గాలో నిర్వహించిన ప్రభుత్వ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఖాజీపేట దర్గా పీఠాధిపతి కుసుర్ పాషా,జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవిం చాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని,పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 7 ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# సజ్జనార్ సార్!

- ఆర్‌టిసి బస్సుల్లో పురుషులతో మా స్త్రీలకు అవమానాలు
- ఆర్‌టిసి రూల్స్ పూర్తిగా తెలువని కండాక్టర్లు
- బిఎస్‌పి నాయకురాలు పాడుగుల రూప చంద్రమౌళి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 21:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం లోని రాజీవ్ గృహ కల్ప కాలనీ నుండి సికింద్రాబాద్ వెళ్లే ఆర్ టి సి బస్సుల్లో స్త్రీలకు కేటాయించిన సీట్లు భర్తీ ఐన తరువాత కాలిగా ఉన్నాసిట్లో స్త్రీలు కూర్చుంటే హేళన చేస్తూ బలవంతంగా గొడవ పెట్టుమరి లేపి మాగవారు కూర్చుంటున్నారు, పైగా ఫ్రీ టికెట్ అవసరం లేకున్నా బస్సు ఎక్కి మా సిట్లల్లో కూర్చొని మాకు సీట్లు లేకుండా చేస్తున్నారు అని హేళన చేస్తున్నారు ఫ్రీ టికెట్ ఐతే మేము బస్సు లో నిలబడాలా! అవి రిజర్వేషన్ కాదు కదా జనరల్ సీట్లు కదా మరి ఎందుకు బలవంతంగా కూర్చున్న వారిని సిటు నుండి లేపుతున్నారు ఎవరైనా రూల్స్ తెలిసిన వారు వాస్తవం మాట్లాడితే వారిపై ద్వందర్థలు వచ్చేవిదంగా ఎగతాళి చేస్తున్నారు కండాక్టర్ కు పూర్తిగా రూల్స్ తెలువదు అని మేము అనుకుంటున్నాము టి,జి,ఎస్, ఆర్,టి,సి ఆర్డినరి బస్సు లో మొత్తం 46 సీట్లు ఉంటాయి అందులో పి హెచ్ సి, వృద్దులు,ఎం పి,ఎం ఎల్ ఎ, ఎం ఎల్ సి లతో కలిపి 16 సీట్లు ఉంటాయి మిగిలిన 50 సీట్లు జనరల్ కదా! బస్సు ముందుగా ఎవరు ఎక్కి కూర్చుంటే వారు కూర్చుడి ప్రయాణం చేయవచ్చు అలాకాకుండా స్త్రీల పై మగవారి దవ్ ర్జన్యం ఏమిటి, తెలంగాణ రాష్ట్రన్ని పరిపాలించే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేస్తున్నది. కానీ బస్సు లో ఎక్కడ సిట్ నంబర్ 17 నుండి 46 వరకు ఎక్కడ కూడ మగవారి సీట్లు అని నోటిస్ బోర్డులు పెట్టలేదు రూల్స్ తెలువని కండాక్టర్లు నోరు తెరువారు కేవలం టికట్స్ మాత్రమే చూస్తారు ఈ మగవారు వారి ఇంటిలో కూడ స్త్రీలు ఉంటారు అన్న సంగతి మర్చిపోయి స్త్రీల పై వ్యాంగంగా మాట్లాడుతున్నారు ప్రయాణం చేయాలంటే ఆందోళనగా ఉంట్టుంది అయ్యా ఆర్ టి సి ఎం డి సజ్జనార్ సార్ ఈ సమస్య ఒక్క 242 ఆర్ జి రూటే కాదు మొత్తం తెలంగాణ రాష్ట్రం లో ఇదే పరిస్థితి ఉన్నది ఆర్డినరి నుండి ఎక్స్‌ప్రెస్ వరకు ఉచితం అమలు చేస్తున్నారు ధన్యవాదలు కొంచెం పెద్ద మనసు చేసుకొని సిట్ల సంబందించిన రూల్స్ కండాక్టర్ లకు మరియూ ప్రతి బస్సుకు నోటిస్ పెట్టాలి మీరు మాకు ఉమ్మడి వరంగల్ ల్లో అమ్మాయిల పై అస్సిడ్ నుండి మొన్నటి హైద్రాబాద్ స్త్రీల పై అత్యాచారం జరిగిన కేసుల వరకు మాకు మీరు ఒక ఆఫీసర్ గా కాకుండా మా పెద్ద అన్నయ్య ఉన్నాడు అనే భరోసాతో ఉంటున్నాము మాకు ఈ మగవారికి ఆర్ టి సి రూల్స్ తెలిపి వారి నుండి ఆర్ టి సి బస్సుల్లో మాకు రక్షణ కల్పించాలని పాడుగుల రూప చంద్రమౌళి బహుజన సమాజ్ పార్టీ నాయకురాలు పి సి డబ్ల్యూ న్యూస్ కు తెలిపారు.

# కిడ్నీల సమస్యతో బాధపడుతున్న జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

- మానవత్వం చాటుకున్న టీయూ డబ్ల్యూజె(టీజేఎఫ్)బృందం

**ఖమ్మం మార్చి21 :** గత కొన్ని రోజులుగా కిడ్నీల వ్యాధి సమస్యతో బాధ పడుతున్నఖమ్మం నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పేరబోయిన తిరుపతి రావు కు టీయూ డబ్ల్యూజె(టీజేఎఫ్)యూనియన్ అండగా నిలిచి మానవత్వంచాటుకుంది.జర్నలిస్టు అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న టీయూ డబ్ల్యూజె(టీజేఎఫ్) జర్నలిస్టులబృందం శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రశాంతి నగర్ లో నివసిస్తున్న తిరుపతి రావు స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించారు.వైద్య ఖర్చుల నిమిత్తం జర్నలిస్టు కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఆరోగ్య పరంగా ఎలాంటిసమస్య వచ్చిన యూనియన్ దృష్టికి తీసుకురావాలని,తక్షణమే పరిష్కరించి అండగా నిలుస్తామని జర్నలిస్టు కుటుంబానికి భరోసా కల్పించారు.అంతే కాకుండా తిరుపతి రావుకు వైద్యం అందిస్తున్న డాక్టర్ ను ఫోన్ ద్వారా సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. బాధితున్నిపరామర్శించిన వారిలోటీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టిఎస్ చక్రవర్తి, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు వనం నాగయ్య, జిల్లా నాయకులు ఉదయ్, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ఆర్ టివి శేఖర్, మహిళా ప్రతినిధి వంగూరి ఈశ్వరి, వెంకటకృష్ణ, ఆంథోటీ శ్రీనివాస్,హరీష్, పాశం వెంకటేశ్వర్లు, పొన్నెబోయిన పానకాలరావు, బాబు, వెంకటేశ్వర రెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పి సి డబ్ల్యూ నరేష్, అక్షర విక్షణం రమేష్, ప్రజా వాక్యం వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.**ఫోన్‌లో పరామర్శించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ....**జర్నలిస్టు తిరుపతి రావు అనారోగ్య పరిస్థితిని జిల్లా నాయకత్వం,రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లగానే తక్షణమేస్పందించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడెమీ చైర్మన్, టీయూ డబ్ల్యూజె(టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ లు శుక్రవారం తిరుపతి రావు కు స్వయంగా ఫోన్ చేసి పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని జర్నలిస్టుకు సూచించారు.ఆరోగ్యసమస్య తీవ్రతరమైన,హాస్పిటల్ వైద్యం విషయం లో ఎలాంటి సహాయసహకారాలు కావాలన్న జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.



# వన్ నేషన్ , వన్ ఎలక్షన్( జమిలి ఎన్నికల)తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు...

- లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రజా ధనం ఆదా...
- బిజెపి జిల్లా కార్యదర్శి సి.హెచ్ నరసింహారాజు





**వీణవంక,మార్చ్21:** వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృధా ఖర్చులు తగ్గుతాయని బిజెపి అన్నారు. వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ వీణవంక కార్యక్రమం రోజున వీణవంక బిజెపి మండల అధ్యక్షుడు బత్తినీ నరేష్ గౌడ్ ప్రోగ్రాం కన్వీనర్, ముత్యాల రవీందర్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయింది అన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు, విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉంద న్నారు. కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి ,ఎంగంటి శ్రీనివాస్ ప్రోగ్రాం ,కో కన్వీనర్ సిహెచ్ కొండల్ రెడ్డి, దాట్ల వీరస్వామి ,మారం తిరుపతిరెడ్డి,పార్లపల్లి ,స్వామి ,కర్రె నాని, అజయ్, పోతారవేణి శ్రీనివాస్,హరీష్, అప్పని కొమురయ్య ,ముష్కుల రాజి రెడ్డి , రాజు కుమార్ ,ఉడుత కుమార్ ముత్యాల సతీష్ రమణారెడ్డి, వరి కోల్ రాజు, కొండల్ ,కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డైలీవేజ్ వర్కర్లకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలి

- ప్రజావాణిలో వినతి పత్రం అందజేత





**మహబూబాబాద్ కలెక్టరేట్, మార్చ్ 21 :** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ లలో డైలీవేజ్, కాంటినెంట్, పార్ట్ టైం వర్కర్ లు గత 30 సంవత్సరాలకు పైగా పని చేస్తున్న కార్మికులకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులు గా డైలీ వేజ్ కార్మికులు సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె నిర్వహిస్తున్న కార్మికులు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా డైలీ వేజ్ కార్మికులు గా పని చేస్తున్న పేద గిరిజనులకు ఇప్పుడు 2021 జూన్ 15వ తేదీన బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ నెం.64 ప్రకారం వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇవ్వడం దారుణం అన్నారు. దీని ఫలితంగా ఈ కార్మికుల వేతనాలు రూ,లు 4380 తగ్గుతున్నాయని, వేతనాలను పెంచాల్సిన ప్రభుత్వం వేతనాలు తగ్గించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం అన్నారు. ఆర్థిక శాఖతోసహా ఉన్నతాదికారుల దృష్టికి కూడా తీసుకెళ్ళామని దీనిపై చర్చ జరుగుతుండగానే వీరికి పెండింగ్ లో వున్న వేతనాలను ఈనెల 14 వతేదీన చెల్లించిన్నప్పటికి, జిల్లాలలో వేతనాలను తగ్గించి చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు.మిగతా అన్ని జిల్లాలలో యథావిధిగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం పాత వేతనాలను చెల్లించారని, జిల్లాలో కూడా డైలివేజ్ వర్కర్ల జీతాల బిల్లు, పాత జీతాలు అనగా జిల్లా కలెక్టర్ కనీస వేతనాల ప్రకారం చేసిన బిల్లులు పాస్ చేసి, తక్కువగా చెల్లించిన వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు, అన్ని మండలాల కార్మికులు ఉన్నారు.

# లారీ ఢీ కొట్టి.. తండ్రి, కుమారుడు మృతి

- కేశవపట్నంలో ఘటన,, వివరాలు సేకరిస్తున్న పోలీసులు





**కరీంనగర్ జిల్లా ప్రతినిథి మార్చి 21:** కరీంనగర్ జిల్లా: కరీంనగర్ – వరంగల్ జాతీయ రహదారిపై కేశవపట్నం బస్టాండ్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తండ్రి కొడుకు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలం మక్త గ్రామానికి చెందిన ఎస్.కె అజీమ్ సం. (38) ద్విచక్రం వాహనం పై తన కుమారుడు ఎస్.కె రెహమాన్ సం.(13) తో కలిసి వెళు తుండగా ఓ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎస్.కె అజీమ్ తో పాటు కుమారుడు ఎస్.కె రెహమాన్ అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలాన్ని కేశవపట్నం పోలీసులు పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

# చిగురుమామిడి మండల రేషన్ సంఘం అధ్యక్షులుగా తాళ్లపెల్లి భాస్కర్ ఎన్నిక



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి మార్చి 21:** చిగురుమామిడి మండల కేంద్రంలో రేషన్ సంఘం సభ్యులు శుక్రవారం ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన తాళ్లపెల్లి భాస్కర్ చిగురుమామిడి మండల రేషన్ సంఘం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన చిగురుమామిడి మండల అన్ని గ్రామాల రేషన్ డీలర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకట రమణ మానకొండూరు , వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ....



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి మార్చి21:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మానకొండూరు మరియు వెల్ది లను అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని హాజరు పట్టిక మరియు రికార్డులను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఫార్మసీ స్టోర్ లలోని వేసవి కాలానికి సంబంధించి మందుల నిల్వలను, కుక్క కాటు మందులను పరిశీలించారు. లేబరేటరీ మరియు ఎన్సీడీ క్లినిక్ లను సందర్శించి రక్తపోటు మరియు డయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డు పరిశీలించారు మరియు అక్కడికి వచ్చిన రోగులను వారికి అందుతున్న సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మానకొండూరులో లేబర్ రూమ్ ని సందర్శించి కలెక్టర్ సూచనల మేరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మొదటి కానుపు లన్నీ గవర్నమెంట్ నార్మల్ డెలివరీ లను కొరకు ప్రోత్సహించి సిజేరియన్ డెలివరీల పర్సంటేజీ తగ్గించాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల న్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలలో మాన కొండూరు వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ సల్మాన్, వెల్ది ప్రాథమి క ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బియ్యాబాని మరియు ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# దక్షిణాధిపత్య రాజకీయం !

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేయలన్నది బిజెపి ఆశ..దాన్ని డ్డుకోవాలన్నది డిఎంకె తదిర ప్రాంతీయ పార్టీల వ్యూహం. అందుకే తొలుత హిందీ వ్యతిరేకతతో మొదలైన యుద్ధం ఇప్పుడు డీ లిమిటేషన్ వ్యవహారం తెరపైరకి తెచ్చారు. నిజానికి డీ లిమిటేషన్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. అయితే రాజకీయం కనుక రచ్చ చేయాలన్నదే రాకీయ పార్టీల లక్ష్యం. మొన్న పార్లమెంట్ ఎన్నిల్లో బిజెపి కోరుకున్న 400 మార్కును దాటలేక పోయారు. దీంతో కొత్త వ్యూహాలను అమలు చేసేందుకు సిద్దం అవుతారని అందరికీ తెలుసు. బిజెపిని అధికారం నుంచి తొలగించకుండా పక్కాగా ప్లాన్ చేయడమెలా అన్నది మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. తెలంగాణలో 17 సీట్ల కోసం పోటీపడి 8సీట్లు సాధించారు. ఇదే తరహాలో మిగతా రాష్ట్రాల్లోనూ గెలవాల్సి ఉంది. ఒడిషాలో అధికారం చేపట్టారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో పట్టు సాధించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాదిని గుప్పిట పెట్టుకోవాలని పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దారికొచ్చారు. మోడీని, ఆయన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నారు. ఇలా కొందరు నేతలతో బిజెపిని పొగిడించుకోవడం కూడా ఓ ఎత్తుగడే. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేసినా ఫలితం దక్కలేదు. అయితే అన్నామలై అక్కడ గట్టిగానే పోరాడుతున్నారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గత అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. కర్ణాటక అపజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది.




ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో 8 స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. దక్షిణాదిలో విస్తరించాలన్న ఆకాంక్ష బీజేపీకి, మోదీకి అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. తమిళనాట చెలరేగుతున్న నిరసలు, ఉద్యమాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. హిందీ వ్యతిరేకతను ప్రజలే ఛీత్కరించుకునేలా చేస్తున్నారు. డీలిమిటేషన్ కారణంగా ఉత్తరాదిలో మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు డిఎంకు తదితర పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు, సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత పట్టు నిలుపుకుంది. పవన్ కళ్యాణ్ పేరుకు జనసేనానిగా ఉన్నా, ఆయన ఆశలు,ఆశయాలు బిజెపితో పెనవేసుకుంటున్నాయి. ఆయన వీరికి తురుపుముక్కగా ఉంటారనడం లో సందేహం లేదు. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పెరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేందప్రాలిత ప్రాంతాల్లో పాగా కోసం బిజెపి అహరహరం అందుకే కృషి చేస్తోంది. డిఎంకె ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. వారు చేసే డీలిమిటేషన్, హిందీవ్యతిరేక ఆందోళనలను తనకు అనుకూలంగా మలచుకుంటోంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా అన్నామలై మార్చేశారు. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. కేరళలోనూ ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో బిజెపికి కేంద్రంలో అధికారంలో ఉండడం కలసి వస్తోంది.



## నేడు చెన్నై జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ

**- డీలిమిటేషన్‌పై కార్యాచరణపై చర్చ- సమావేశానాకి సంబంధించి స్టాలిన్ వీడియో విడుదల**

**చెన్నై,మార్చి21:** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపాకు, పలు రాష్ట్రాల ప్రభుత్వాలకు మధ్య వివాదం కొనసాగుతున్న వేళ తమిళనాడు సిఎం స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో అఖలపక్ష నేతల భేటీని ఏర్పాటు చేశారు. దీనిపై చర్చించేందుకు పలు రాష్ట్రాల నాయకులతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు స్టాలిన్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ– సమావేశానికి హాజరువుతున్న ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ నాయకులకు నా హృదయపూర్వక స్వాగతం. మార్చి 5న జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక మైలురాయి. 2026 ఏడాదిలో జరిగే పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరిగితే పార్లమెంటులో మన ప్రాతినిథ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించి మాత్రమే కాదు.. రాష్ట్ర హక్కుల భంగం గురించి. అందుకే దీనిపై భాజపా తప్ప మిగిలిన పార్టీలన్నీ ఏకమయ్యాయి. తమిళనాడులోని 58 పార్టీలు సైతం విభేదాలను పక్కనపెట్టి సముచితమైన పునర్విభజనకు ఒక్కటయ్యాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన ను తొలుత తమిళనాడు వ్యతిరేకించింది. దీనికి అన్ని రాష్ట్రాలు చేతులు కలపడంతో ప్రస్తుతం ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం జరిగే సమావేశం దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి నాంది అని ఆయన అభివర్ణించారు. ఈనెల 5న స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో పునర్విభజనను ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈక్రమంలో పునర్విభజన వల్ల జరిగే నష్టాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖలు రాశారు. ఈనెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి ప్రతినిధులను పంపాలని ఆయన అందులో కోరారు. దీనికోసంతెలంగాణనుంచిసిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు.


## ఎత్తుగడలలోనూ పుతిన్ పైచేయి



ఉక్రెయిన్‌తో యుద్ధంలో పైచేయి సాధించిన రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇపుడు కాల్పుల విరమణ చర్చల విషయంలోనూ తనదే పైచేయి అని నిరూపించుకుంటున్నారు. తో యుద్ధంలో పైచేయి సాధించిన రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇపుడు కాల్పుల విరమణ చర్చల విషయంలోనూ తనదే పైచేయి అని నిరూపించుకుం టున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఈ నెల 18న గంటన్నర పాటు ఫోన్ సంభాషణ జరిగినపుడు, ఆయన కాల్పుల విరమణకు సిద్ధమని మరొక మారు చెప్తూనే, అందుకు తన షరతులను తిరిగి ముందుకు తెచ్చారు. నెల రోజులపాటు తాత్కాలిక కాల్పుల విరమణకు తాము పూర్తిగా సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ నెల 11న అమెరికన్ ప్రతినిధులతో సౌదీ అరేబియా నగరం జెడ్డాలో చర్చల దరిమిలా ప్రకటించటం తెలిసిందే. ట్రంప్ పుతిన్ మధ్య ఫోన్ సంభాషణ కూడా జరగనున్నట్లు ఆ మరునాడే వార్తలు వెలువడగా, పుతిన్‌తో నేరుగా మాట్లాడేందుకు అమెరికా అధికారులు మాస్కో వెళ్లారు. ఇదంతా చెప్పుకోవటం ఎందుకంటే, ఇటువంటి సన్నాహాలన్నీ జరగటంతో, ఇక ట్రంప్ పుతిన్‌ల మధ్య ఫోన్‌తో ఉక్రెయిన్ వలెనే రష్యా కూడా నెల రోజుల కాల్పుల విరమణకు అంగీకరించవచ్చుననే అంచనాలు అంతటా వెలువడ్డాయి. ఆ ప్రకారం ఈ నెల 18న అమెరికా, రష్యా అధ్యక్షుల మధ్య ఫోన్ సంభాషణ సుదీర్ఘంగా సాగింది కూడా. కాని, అందరూ భావించినట్లు నెల రోజుల తాత్కాలిక సంపూర్ణ కాల్పుల విరమణకు పుతిన్ అంగీకరించలేదు. విరమణ ఉక్రెయిన్ ఇంధన సదుపాయాలకు, నల్ల సముద్ర ప్రాంతానికి మాత్రమే పరిమితమన్నారు. అందుకూ కొన్ని షరతులు విధించారు.

## ఉపాధి పథకానికి కేంద్రం తూట్లు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్‌ఆర్ ఇజిఎస్) అమలు తీరులో ఎన్నో లోపాలు ఎత్తిచూపుతూ గత వారం గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పార్లమెంటరీ కమిటీ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసింది. ఇదే విధంగా మంగళవారం రాజ్యసభ ఎంపి, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కూడా రాజ్యసభలో ఈ పథకంలోని లోపాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి చలనం కనిపించడం లేదు. బిజెపి అధికారంలోకి వచ్చాక నిబంధనల పేరుతో పథకానికి తూట్లు పొడుస్తోంది. ఒకవిధంగా ఈ ఉపాధి పథకానికి ఊపిరి తీసేస్తోందని చెప్పడంలో తప్పేమీ లేదు. పార్లమెంటరీ కమిటీకి కాంగ్రెస్ ఎంపి సప్తగిరి శంకర్ ఉలాకా నేతృత్వం వహిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి విభాగానికి బడ్జెట్‌లో కేటాయింపులపై సమీక్ష సందర్భంగా గత బుధవారం దీనిపై కమిటీ సూచనలతో కూడిన నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం ప్రస్తుతం ఈ పథకం కింద రోజువారీ చెల్లిస్తున్న వేతనాల్లో చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. ఉదాహరణకు నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్‌ల్లో రోజుకు రూ. 234 చెల్లిస్తుండగా, హర్యానా, సిక్కింల్లో రూ. 374 వరకు చెల్లిస్తున్నారు. ఈ వేతనాలు ప్రస్తుతం వ్యవసాయ కార్మికులకు కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (వినియోగదారుల ధరల సూచిక)తో ముడిపెడుతున్నారు. అయితే ఈ సూచిక ద్రవ్యోల్బణం అసలు ప్రభావాన్ని గుర్తించడం లేదు. అందువల్ల వేతనాలను లెక్కకట్టే పద్ధతిని సమీక్షించవలసిన అవసరం కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో వాస్తవ ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ప్రాధాన్యాలను పరిగణించి తాజాగా వేతనాలను నిర్ణయించడం తప్పనిసరి. ఈ పథకానికి ప్రధానంగా కేంద్రమే నిధులు కల్పిస్తున్నందున, అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒకే రీతిలో వేతనాలు చెల్లించడం న్యాయం. అలాగే ఈ పథకం కింద రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో జాప్యం జరుగుతోంది. ఫిబ్రవరి 15 వరకు అందిన నివేదిక ప్రకారం ఈ వేతనాల బకాయిలు రూ. 12,219.18 కోట్లతో కలుపుకుని చెల్లించవలసి ఉన్న మొత్తం రూ. 23,446.22 కోట్లు వరకు ఉన్నాయని తేలింది.



కేటాయించిన నిధుల్లో నాలుగోవంతు అంటే రూ. 86,000 కోట్లు వరకు గత ఆర్థిక సంవత్సరంలో పేరుకుపోయిన బకాయిలను తీర్చడానికే సరిపోతుందని కమిటీ గుర్తు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ బడ్జెట్‌ను రూ. 62,553.73 కోట్ల వరకు తగ్గించారు. ఈ పథకం సామర్థ్యాన్ని పరిమితం చేశారు. పశ్చిమ బెంగాల్ విషయాన్ని పరిశీలిస్తే ఈ పథకం కింద కేటాయించాల్సిన నిధులు 2022 మార్చి వరకు అందలేదు. ఈ పథకం అమలులో అవినీతి జరుగుతోందన్న ఆరోపణపై కేంద్రం నిధుల కేటాయింపును ఆపేసింది. ఈ విధంగా నిధుల కేటాయింపు రద్దును కొనసాగించడం వల్ల తీవ్ర పరిణామాలు సంభవిస్తున్నాయి. వలస కార్మికుల్లో అసంతృప్తి పెరిగి, వేరే చోటకు వలసలు సాగించడం రానురాను ఎక్కువవుతోంది. గ్రామీణాభివృద్ధి పనులకు అంతరాయం కలుగుతోంది. గ్రామీణ ప్రజల జీవితాలపై వ్యతిరేక ప్రభావం చూపిస్తుంది. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ఇబ్బందులు పెరుగుతాయి. ఈ పథకం నిధుల విషయంలో పశ్చిమ బెంగాల్‌లో కోర్టు వివాదంలో ఉన్న సంవత్సరం తప్ప మిగతా అర్హమైన అన్ని సంవత్సరాలకు తప్పనిసరిగా నిధులు కేటాయించాల్సిందేనని పార్లమెంటరీ కమిటీ స్పష్టం చేసింది. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ 2005 లోని సెక్షన్ 27ను ప్రస్తావించిన తరువాత కేంద్రం ఈ పథకం నిధులను స్తంభింపచేయడం ప్రారంభించింది. ఈ సెక్షన్ 27 ప్రకారం పథకం అమలులో నిబంధనలను ఉల్లంఘిస్తే కేటాయించే నిధులను స్తంభింప చేసే హక్కు కేంద్రానికి ఉంటుంది. ఈ సాకుతో పశ్చిమ బెంగాల్‌కు నిధుల కేటాయింపులో కేంద్రం బ్రేకు వేసింది. దీని వల్ల పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా తయారయ్యాయి. ఈ పథకం నిధుల కేటాయింపులో కేంద్రం అనుసరిస్తున్న వివక్షపై తృణమూల్ కాంగ్రెస్ ఢిల్లీలోను, పశ్చిమ బెంగాల్‌లోనూ ఆందోళనలు చేపట్టింది. ఈ పథకం కింద రావలసిన నిధులపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్రానికి అనేక ఉత్తరాలు రాశారు. ఇక చేసేది లేక రాష్ట్రంలోని గ్రామీణ ప్రజలకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించడానికి కర్మశ్రీ అనే పథకాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రకటించారు. మంగళవారం (18 3 2025) రాజ్యసభలో సోనియా గాంధీ ఈ పథకం తీరు తెన్నులపై కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. ఈ పథకానికి బడ్జెట్ కేటాయింపులు రానురాను తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని, బడ్జెట్ కేటాయింపులు రూ. 86,000 కోట్ల వద్ద నిలిచిపోయాయని, ఇది జిడిపిలో పదేళ్ల కనిష్ట స్థాయికి చేరిందని విమర్శించారు. ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేసినప్పుడు బడ్జెట్ రూ. 4000 కోట్లు తగ్గుతుందని, కేటాయించిన నిధుల్లో దాదాపు 20% గత సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న బకాయిలను క్లియర్ చేయడానికి సరిపోతుందని స్పష్టం చేశారు. అదనంగా ఈ చట్టం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, వాటిలో ఆధార్ ఆధారిత చెల్లింపు, నేషనల్ మొబైల్ మోనిటరింగ్ సిస్టమ్, వేతన చెల్లింపులో నిరంతర జాప్యాలు, ద్రవ్యోల్బణాన్ని భర్తీ చేయడానికి సరపడా వేతన రేట్లు లేకపోవడం తదితర లోపాలను ఆమె బయటపెట్టారు. ఈ చట్టం కింద కనీస వేతనాలతోపాటు పని దినాల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని, కనీస వేతనాన్ని రోజుకు రూ. 400కు పెంచాలని, ఏడాదికి హామీ ఇవ్వబడిన పని దినాల సంఖ్యను 100 నుంచి 150కి పెంచాలని డిమాండ్ చేశారు. అయినా అవన్నీ చెవిటివాని ముందు శంఖం ఊదినట్టు తయారైంది.




# ఘనంగా జరగనున్న ఐపీఎల్ ప్రారంభోత్సవం

- సందడి చేయనున్న బాలీవుడ్ స్టార్లు, సింగర్స్!
- శ్రేయా ఘోషల్, దిశా పటానీ పాల్గొనే చాన్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ ఎడిషన్ మార్చి 22న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్?లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్?కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్?కు ముందు ఐపీఎల్ ప్రారంభోత్సవాన్ని బీసీసీఐ గ్రాండ్?గా నిర్వహించనుంది. ఈ ఓపెనింగ్ సెర్మనీలో పలువురు బాలీవుడ్ స్టార్స్ సందడి చేయనున్నారు. అలాగే సింగర్స్ తమ గాత్రంతో ఫ్యాన్స్?ను అలరించనున్నారు.ప్రముఖ రాపర్ కరణ్ ఆజ్లా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారని బుధవారమే ( మార్చి 19న) తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఐపీఎల్ పోస్ట్ చేసింది. ఈ క్రమంలో పోస్టర్?ను సైతం షేర్ చేసింది. "గొప్ప వైబ్ చెక్ కోసం సిద్ధంగా ఉండండి" అని పోస్ట్?కు క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రముఖ సింగర్ శ్రేయా ఘోషల్, బాలీవుడ్ నటి దిశా పటానీ కూడా ఐపీఎల్?లో సందడి చేయనున్నారు. ఈ మేరకు ఇటీవలే ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్?లో పోస్ట్ చేసింది. శ్రేయా ఘోషల్ ట్యూన్?లను ఆస్వాదించడానికి సిద్ధమవ్వండని పేర్కొంది. "టాటా ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభోత్సవంలో శ్రేయా ఘోషల్ వేదికపైకి వచ్చినప్పుడు, ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా సింఫొనీ కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి!" అని పోస్ట్?లో రాసుకొచ్చింది.బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ కూడా ఐపీఎల్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారు. ఈ విషయాన్ని ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'ఐపీఎల్ 18వ ఎడిషన్ ను గత సీజన్ కంటే గ్రాండ్?గా జరుపుకోవాలి. వేదికను ఊపేయడానికి దిశా పటానీ కంటే మంచి వ్యక్తి ఎవరు? టాటా ఐపీఎల్ 18 ప్రారంభోత్సవ వేడుకను మిస్ అవ్వకండి.' అని రాసుకొచ్చింది.

# కొలకత్తాలో భారీ వర్షాలు

- ఐపీఎల్ ఫస్ట్ మ్యాచ్ రద్దయ్యే అవకాశం
- ఆరెంజ్ అలెర్ట్ ఇష్యూ చేసిన వాతావరణ శాఖ



ఆదిలోనే హంసపాదు అన్నట్లుగా ఐపీఎల్ 2025 తొలి మ్యాచే జరిగే పరిస్థితులు కనిపించడం లేదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈనెల 22న కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఐపీఎల్ ఆరంభ మ్యాచ్ జరిగబోదని తెలుస్తోంది. గురువారం నుంచి ఆదివారం వరకు భారీ వర్షాలు, పిడుగులతో కూడిన వర్షాలు పడనున్న నేపథ్యంలో శనివారం ఈ మ్యాచ్ జరిగే అవకాశాలు లేవని తెలుస్తోంది. మ్యాచ్ రోజు సాయంత్రం.. దాదాపు 90 శాతం భారీ వర్షం పడే అవకాశమున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆరెంజ్ అలెర్ట్ ఇష్యూ చేసిన వాతావరణ శాఖ, దాన్ని యెల్లో అలెర్టు కు మార్చనుంది. ఇక ఇరుజట్ల మధ్య కనీసం ఫలితం తేలేంత సమయం కూడా మ్యాచ్ జరిగే అవకాశం లేదని సమాచారం. గత సీజన్ లో విజేతగా నిలిచిన కోల్ కతా నైట్ రైడర్స్ డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతోంది. సొంతగడ్డ ఈడెన్ గార్డెన్స్ లో జరిగే తొలి మ్యాచే రద్దు కానుడటంపై ఆ జట్టులో కాస్త ఆందోళన నెలకొంది. అయితే ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్ కావడంతో అందరి దృష్టి ఈ మ్యాచ్ పైనే నెలకొంది. ఇప్పటికే ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు చేశారు. సింగర్ శ్రేయా ఘోషల్, నటి దిశా పటానీ, పాట, ఆటలతో అభిమానులను ఉర్రుతలూగించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఈ ఏర్పాట్లపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఇక మెగాటోర్నీలో మూడో టైటిల్ సాధించిన కోల్ కతా .. సొంతగడ్డపై శనివారం జరిగే మ్యాచ్ లో శుభారంభం చేయాలని భావించింది. అయితే వరుణుడు మాత్రం మ్యాచ్ కు అడ్డంకిగా మారే అవకాశముందని తెలుస్తోంది. మరోవైపు మూడుసార్లు రన్నరప్ ఆర్సీబీ కూడా ఈ మ్యాచ్ పై ఆశలు పెట్టుకుంది. తొలి మ్యాచ్ లో గెలిచి సత్తా చాటాలని ప్రణాళికలు రచిస్తోంది. అయితే తాజాగా రద్దు మాట వినిపస్తుండటంతో ఆ జట్టులోనూ గుబులు నెలకొంది. ఇక ఐపీఎల్లో కోల్ కతాకు కలిసి రావడం లేదు. తొలి మ్యాచ్ కు వరణుడి గండం ఉండటంతో వచ్చేనెల 6న జరిగే మ్యాచ్ కు వేరే స్టేట్ కు షిఫ్ట్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో కోల్ కతా ఈ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే ఏప్రిల్ 6న శ్రీరామనవమి ఉండటంతో మ్యాచ్ నిర్వహణ భద్రతా ఏర్పాట్లు తమ వల్ల కావని బెంగాల్ పోలీసులు చేతులెత్తేశారు. దీనిపై సమీక్షించిన బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) అధ్యక్షుడు స్నేహాశీష్ గంగూలీ.. మ్యాచ్ ను అసోంలోని గువాహటికి తరలించే అవకాశమున్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మ్యాచ్ ను రీ షెడ్యూల్ చేసే అవకాశం లేదని, అందుచేత మ్యాచ్ ను తరలించనున్నట్లు తెలిపారు. నవమి రోజున బెంగాల్లో దాదాపు 20వేలకు పైగా ఊరేగింపులు జరుగుతాయని, ముందస్తుగా బీజేపీ నాయకుడు సువేందు అధికారి హెచ్చరించారు. ఆ రోజు మ్యాచ్ భద్రతపై నీలి నీడలు కమ్ముకున్నాయి. గతేడాది కూడా ఇలాంటి సమస్యే ఎదురైతే మ్యాచ్ రీ షెడ్యూల్ చేశారు. కానీ ఈసారి మ్యాచ్ ను షిఫ్ట్ చేయడానికే మొగ్గు చూపుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఫ్యాన్ పార్క్

### ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఏర్పాటు

క్రికెట్ అభిమానులకు కిక్ ఇచ్చే సమయం రానే వచ్చింది. శనివారం నుంచి ప్రతి రోజూ పండగే. రోజంతా అవే ఊసులు. ఆఫీస్ కాంటీనుల్లో బస్టాపుల్లో, సెలూన్ షాపుల్లో ఎక్కడ చూసినా ఇదే డిస్కషన్. సోషల్ మీడియాలో సరే సరే. దీన్ని మరింతగా జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది బీసీసీఐ. అందుకే ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేస్తోంది. ఈసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లను 23 రాష్ట్రాల్లోని 50 నగరాల్లో ఏర్పాటు చేయనున్నారు. %ఖూా% 2025 ఎడిషన్ మార్చి 22 ప్రారంభమై మే 25 వరకు సాగనుంది. ఈ మ్యాచ్‌లు జరిగే పది వారాల పాటు ఈ ఫ్యాన్ పార్క్‌లు క్రికెట్ అభిమానులను అలరించనున్నాయి. ఈశాన్యంలోని టిన్సుకియా (అస్సాం) నుంచి దక్షిణాన కొచ్చి (కేరళ) వరకు, ఉత్తరాన అమృత్సర్ (పంజాబ్) నుంచి పశ్చిమాన గోవా వరకు ఫ్యాన్స్ పార్క్‌లు ఏర్పాటు చేసింది. ఈ ఫ్యాన్ పార్కుల్లో మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారంతోపాటు అనేక ఎంటర్‌టైన్మెంట్ ఈవెంట్స్ ఆకట్టుకోనున్నాయి. సంగీతం, వినోదం, ఫుడ్ కోర్టులు, పిల్లల ఆట జోన్, వర్చువల్ బ్యాటింగ్ జోన్, నెట్స్ ద్వారా బౌలింగ్, ఫేస్–పెయింటింగ్ జోన్‌లు, రెప్లికా డగౌట్‌లు, చీర్–ఓ–మీటర్, 360 డిగ్రీల ఫోటోసహా ఫుల్ ప్యాక్‌తో ఈ ఫ్యాన్‌ప్యార్కులు సిద్ధమయ్యాయి. తొలిసారిగా 2015లో ఈ ఫ్యాన్ పార్క్ కాన్సెప్టును ప్రారంభించారు. అప్పటి నుంచి క్రికెట్ అభిమానులకు అనేక అనుభూతులు పంచుతోంది. దేశంలోని ప్రతి



మూలకు ఐపీఎల్ థ్రిల్‌ను తీసుకెళ్లడంలో విజయం సాధించింది. దీన్ని మరింత దూరం తీసుకెళ్లేందుకు ఇప్పుడు మరిన్ని నగరాల్లో విస్తరించింది. ఈ సీజన్‌లో మొదటి ఫ్యాన్ పార్క్‌లు రోహ్‌తక్ (హర్యానా), బికనీర్ (రాజస్థాన్), గ్యాంగ్‌టక్ (సిక్కిం), కొచ్చి (కేరళ), కోయంబత్తూర్ (తమిళనాడు)లలో ప్రారంభమవుతాయి. వారాంతంలో వివిధ రాష్ట్రాల్లోని నగరాల్లో ఈ ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఎక్కువ మంది అభిమానులతో ఎంగేజ్ అయ్యేలా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. తొలిసారిగా ఈ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడలో ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఉంది. ఇప్పుడు మరొకటి యాడ్ చేశారు. తెలంగాణలో చూసుకుంటే రెండు ప్రాంతాల్లో ఈ ఫ్యాన్ పార్క్‌లు ఉన్నాయి. ఒకటి నిజామాబాద్‌లో ఉంటే రెండోది వరంగల్‌లో ఉంది. దిమాపూర్ (నాగాలాండ్), కారైకల్ (పుదుచ్చేరి), మంభుం, పురులియా (పశ్చిమ బెంగాల్), రోహ్‌తక్, టిన్సుకియాలలో కూడా తొలిసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేస్తున్నారు. "ఐపీఎల్ టోర్నమెంట్‌ను భారతదేశంలోని ప్రతి అభిమానికి చేరువ చేసేందుకు %ఖూా% ఫ్యాన్ పార్కులదే కీలకపాత్ర" అని %ఖూా% ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ అన్నారు. దీన్ని వివిధ ప్రాంతాల్లో అచ్చం స్టేడియం అనుభూతి ఇచ్చేలా వీటిని రూపొందించామన్నారు. అక్కడు వచ్చిన అభిమానులు స్టేడియంలో ఉన్న ఫీలింగ్ కలిగించడమే తమ లక్ష్యమని అని అన్నారు. దీని వల్ల దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులతో ఐపీఎల్ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది అభిప్రాయపడ్డారు. గౌరవ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ... "%ఖూా% ఫ్యాన్ పార్కులను స్టేడియంలకు మించి అభిమానులను ఆకట్టుకునే చేయాలనే మా నిబద్ధతను నిదర్శనం. 2015లో ప్రారంభించినప్పటి నుంచి లక్షల మంది అభిమానులకు %ఖూా% థ్రిల్ అందించింది, మరపురాని అనుభవాలు కలిగించింది. ఈ సారి షెడ్యూల్ 50 నగరాలను కవర్ చేస్తున్నాం. %ఖూా% అనుభవాన్ని మరింత మంది అభిమానుల వద్దకు తీసుకెళ్లడానికి ఉత్సాహంగా ఉన్నాం. క్రికెట్ స్ఫూర్తి, %ఖూా% మాయాజాలం దేశంలోని ప్రతి మూలకు చేరుకుంటుందని ఆశిస్తున్నాన." అని తెలిపారు.

# ఐఓసీ నూతన అధ్యక్షురాలిగా కిర్స్టీ కోవెంట్రీ




అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) నూతన అధ్యక్షురాలిగా కిర్స్టీ కోవెంట్రీ ఎన్నికయ్యారు. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షురాలిగా ఎన్నికైన మొదటి మహిళ క్రిస్టీ కోవెంట్రీ రికార్డు సృష్టించారు. ఇది కాకుండా, క్రిస్టీ కోవెంట్రీ జింబాబ్వే క్రీడా మంత్రిగా పని చేశారు. ఇప్పుడు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షురాలిగా ఎన్నికైనందుకు క్రిస్టీ కోవెంట్రీని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) అధ్యక్షుడు జై షా అభినందించారు. ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో... 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ క్రీడల్లో క్రికెట్‌ను చేర్చడానికి తాను కట్టుబడి ఉన్నానని అన్నారు. దీని కోసం, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కొత్తగా ఎన్నికైన అధ్యక్షురాలు క్రిస్టీ కోవెంట్రీతో కలిసి పని చేయడానికి ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. గత 12 సంవత్సరాలుగా అధ్యక్షుడిగా సేవలు అందించిన థామస్ బాచ్ సాధించిన విజయాలను ప్రశంసించారు జైషా. జూన్ 23 తర్వాత అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం ముగియనుందని తర్వాత ఆయన జీవితకాల గౌరవ అధ్యక్షుడిగా ఉండటం చాలా మంచి పరిణామం అని అన్నారు. తాను ఆయనతో గడిపిన సమయాన్ని ఆస్వాదించానని ఎక్స్‌లో తెలియజేశారు.

# ఉప్పల్ స్టేడియం మ్యాచ్ కోసం భారీ బందోబస్త్

- పలు వస్తువులపై నిషేధం విధింపు

ఐపీఎల్ 2025కు వేళైంది. మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య పోరు జరగగా.. రెండో రోజు ఉప్పల్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాజస్థాన్ రాజ యల్స్ మధ్య జరగనుంది. దీంతో హైదరాబాద్ రాచకొండ పోలీసులు.. ఉప్పల్ స్టేడియం మ్యాచ్ కోసం భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు.మొత్తంగా 2700 మంది పోలీస్ సిబ్బందిని మోహరించబోతున్నట్లు తెలిపారు. అలానే ఉప్పల్ స్టేడియంలో 450 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. స్టేడియం లోనే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఏసీపీ సారథ్యంలో భద్రతను పర్యవే క్షించనున్నారు. అలానే స్టేడియం ఎంట్రన్స్ దగ్గర స్నిపర్ డాగ్స్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేయనున్నారు. మహిళల కోసం మహిళా భద్రతా విభాగం బృందాలను కూడా ఏర్పాటు చేయనున్నారు.క్రికెట్ అభిమానుల కోసం ఐదు చోట్ల ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. స్టేడియంలోకి వాటర్ బాటిల్స్ తో పాటు అగ్గిపెట్టెలు, ల్యాప్‌టాప్ సహా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను నిషేధించారు. అలానే ఐపీఎల్ మ్యాచ్ ఉన్న సమయంలో నగరంలో అర్ధరాత్రి వరకు మెట్రో రైళ్లు నడవనున్నాయి.



# ఈసారి కూడా టైటిల్ మాదే

- కేకేఆర్ విజయవకాశాలపై వరుణ్ చక్రవర్తి

రీసెంట్‌గా ఇంగ్లాండ్ టీ20, వన్డే సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుంగా రాణించిన వరుణ్ చక్రవర్తి.. ఇప్పుడు ఐపీఎల్ సమరానికి సిద్ధమవుతున్నాడు. తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేసే అతడు.. కేకేఆర్ తరఫున బరిలోకి దిగబోతున్నాడు. గత సీజన్ లోనూ కేకేఆర్ విజయంలో కీలకంగా వ్యవహరించిన అతడు.. ఈ సీజన్ లోనూ కీలకంగా వ్యవహరిస్తాడని అంతా ఆశిస్తున్నారు. ఐపీఎల్ 2025 ఓపెనింగ్ మ్యాచ్ లో కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో వరుణ్.. కేకేఆర్ విజయవకాశాలపై మాట్లాడాడు. "ఇందులో ప్రత్యేకమైన కారణమంటూ ఏమీ లేదు. ఆయా మ్యాచ్‌ల పరిస్థితులు మాత్రమే నాకు వికెట్లు తీయడంలో సాయపడ్డాయి. ఆ మ్యాచ్‌లలో పరిస్థితులు మాకు పూర్తిగా అనుకూలంగా ఉండటంతో, నేను ఉత్తమ ఫలితాన్ని సాధించగలిగాను.""మా జట్టు బలంగా కనిపిస్తోంది. విజయానికి అవసరమైన వ్యూహాన్ని అర్థం చేసుకుని, ఉత్తమమైన ప్లేయింగ్ %శ×%తో స్థిరమైన ప్రదర్శన ఇవ్వగలగడం చాలా కీలకం. మొదటి మూడు మ్యాచ్‌ల్లో మేం కోర్ సెట్ చేయగలిగితే, ఈ సీజన్‌లో మాకు విజయ అవకాశాలు మరింత మెరుగ్గా ఉంటాయి." "ప్రధానంగా నేను స్థిరతం (నిలకడగా రాణించడం) పెంచుకోవడంపై దృష్టి పెడుతున్నాను. ఎందుకంటే ఇది పూర్తిగా నేర్చుకోవడం చాలా కష్టమైన విషయం. దీని కోసం నేను నిరంతరం కష్టపడుతున్నాను. అంతేకాకుండా, కొన్ని కొత్త బంతులపై కూడా సాధన చేస్తున్నాను. అవి రాబోయే మ్యాచ్‌ల్లో మంచి ఫలితాన్ని ఇవ్వాలని ఆశిస్తున్నాను."

# సోషల్ మీడియాలో ఫొటోలతో మేఘాఆకాశ్ హల్‌చల్



టాలీవుడ్ హీరోయిన్ మేఘా ఆకాష్‌కు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా సినిమాల్లో సైలెంట్ అయిన ఈ బ్యూటీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఏ అమ్మడి అందానికి కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. నితిన్ నటించిన లై సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది ఈ బ్యూటీ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ కాగా.. అందం, అభినయంతో మంచి మార్కులు కొట్టేసింది మేఘా. మొదటి సినిమాతోనే తెలుగు అడియన్స్ కు దగ్గరైంది. కానీ ఆ తర్వాత కథానాయికగా అనుకున్నంతగా అవకాశాలు మాత్రం రాలేదు. ఈ మూవీ తర్వాత మరోసారి నితిన్ సరసన ఛల్ మోహన్ రంగ చిత్రంలో నటించినప్పటికీ ఈ మూవీ కూడా నిరాశపరిచింది. కానీ నటన పరంగా మేఘా ఆకట్టుకుంది. దీంతో ఈ అమ్మడుకు తెలుగులో ఆఫర్స్ రాకపోవడంతో కోలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. తమిళంలో వరుస సినిమాలు చేస్తూ అక్కడే టాప్ హీరోయిన్‌గా మారింది. అప్పుడప్పుడు తెలుగులో ఒకట్రెండు చిత్రాల్లో మెరిసింది. కొన్నాళ్లు గ్యాప్ తీసుకున్న మేఘా ఆకాష్ రాజా రాజ చోర.. డియర్ మేఘా, గుర్తుందా శీతాకాలం, ప్రేమదేశం, రావణాసుర, మనుచరిత్ర వంటి చిత్రాల్లో నటించింది. ఈ సినిమాలకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ మేఘాకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. సోషల్ మీడియాలో నిత్యం ఏదోక ఫొటో షేర్ చేస్తూ ఫాలోవర్లకు టచ్‌లో ఉంటుంది.



# మత్తేక్కిస్తున్న వామికా గబ్బి

సోషల్ మీడియాలో ఎవరు ఎప్పుడు ట్రెండ్ అవుతారో చెప్పలేం. అలా ఈ హాట్ బ్యూటీ ఇప్పుడు యమా ట్రెండింగ్ అవుతోంది. ఈ బ్యూటీ ఓరకంటతో చూస్తున్న ఫోటోలు నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది. ఇంతకీ ఆమె ఎవరా అని అనుకుంటున్నారా.! కేవలం ఒకే ఒక్క తెలుగు సినిమా చేసిన ఈమె మరెవరో కాదు.. వామికా గబ్బి. సుధీర్ బాబు హీరోగా తెరకెక్కిన 'భలే మంచి రోజు' సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైంది. ఈ మూవీ కమర్షియల్‌గా ఫెయిల్ కావడంతో వామికా మళ్లీ తెలుగులో మరే చిత్రంలో నటించలేదు పంజాబీ, హిందీ, మలయాళం, తెలుగు సినిమాల్లో నటించింది వామికా గబ్బి. 2007లో 'జబ్ వి మెట్' సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చినా.. ఇప్పటివరకు ఈ బ్యూటీకి సరైన బ్రేక్ దక్కలేదు. 2023లో 'ఖుఫియా' అనే హిందీ సినిమాతో వామికా బాగా ఫేమస్ అయింది. ఈ చిత్రంలో ఆమె నటించిన బోల్డ్ సీన్స్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయ్యాయి. దాంతో ఈ బ్యూటీకి క్రేజ్ కూడా డబుల్ అయ్యింది. తాజాగా వరుణ్ ధావన్ హీరోగా వచ్చిన 'బేబీ జాన్' మూవీతో ప్రేక్షకులను పలకరించింది. ఇందులో వామికా.. టీచర్ పాత్రలో నటించి తన నటనకు గానూ మంచి మార్కులు తెచ్చుకుంది. ఇక అడివి శేష్ హీరోగా వస్తోన్న 'గూఢచారి -2' సినిమాతో మరోసారి తెలుగులో రీ-ఎంట్రీ ఇవ్వనుంది.

# నేను వోడ్కాను తప్పితే.. దేనినీ ప్రమోట్ చేయను : రాంగోపాల్‌వర్మ



ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వివాదం హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ వ్యవహారంలో పలువురు తెలుగు సినీ సెలబ్రిటీలతో పాటు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసులు నమోదయ్యాయి. అయితే తాజాగా ఈ వివాదంపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందించాడు. రామ్ గోపాల్ వర్మ నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం శారీ. యథార్థ సంఘటనల ఆధారంగా వస్తున్న ఈ చిత్రంలో ఆరాధ్య దేవి కథానాయికగా నటిస్తుంది. వర్మ ఈ సినిమాకు కథను అందించగా.. గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహించాడు. ఆర్వీప్రొడక్షన్స్ పతాకంపై రవి వర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని ఏప్రిల్ 04న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ప్రమోషన్స్ నిర్వహించింది చిత్రయూనిట్. ఈ వేడుకలో ఆర్జీవీ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ గురించి మాట్లాడుతూ.. నేను బెట్టింగ్ యాప్స్ గురించి తెలియదు. ఎందుకంటే ఇంతకుమందు కూడా నేను ఎటువంటి యాడ్‌లలో నటించలేదు. అలాగే నా సోషల్ మీడియా అకౌంట్స్‌ని కూడా ప్రమోషన్‌కి వాడలేదు. ఒకవేళ నేను ప్రమోట్ చేయాలి అనుకుంటే వోడ్కానే ప్రమోట్ చేస్తా.. బెట్టింగ్ యాప్స్ కాదు. ఎందుకంటే కొన్ని ప్రమోట్ చేయాలంటే అవి లీగలా కాదా అనేది ఎవరికి తెలిసి ఉండదు. ప్రభుత్వం ఇవి లీగల్ అని ప్రజలకు అవగాహన కల్పించాలి. స్టార్ నటులను తీసుకుంటే బెట్టింగ్ యాప్స్ కాకుండా చాలా బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తూ ఉంటారు. అవి లీగల్ అని ఎలా తెలుస్తది. సడన్‌గా ఒకరోజు వచ్చి అవి ప్రమోట్ చేయడం నేరం అంటారు. ఇలాంటివి చేసే ముందు ప్రభుత్వం అవెర్‌నెస్ క్రియేట్ చేయాలంటూ ఆర్జీవీ చెప్పుకోచ్చాడు.



# అప్పటికీ.. ఇప్పటికీ శ్రీయది ఒకటే అందం

టాలీవుడ్ సీనియర్ నటి శ్రీయా శరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒకప్పుడు వరస సినిమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. తెలుగు చిత్ర పరిశ్రమలో అందరి స్టార్ హీరోల సరసన నటించడమే కాకుండా లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్స్‌తో కూడా తన సత్తా చాటింది. ఇక చాలా కాలంగా ఈ బ్యూటీ అంతగా సినిమాలు చేయడం లేదు. ముఖ్యంగా కరోనా తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పి తన కూతురును చూసుకుంటూ ఉంది. ఈ మధ్య ఈ అమ్మడు పలు సినిమాల్లో స్పెషల్ పాత్రల్లో కనిపిస్తూ సందడి చేస్తుంది. ఇక సినిమాల్లో కంటే ఈ బ్యూటీ ఈ మధ్య సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మతిపొగొడుతు ంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పింక్ కలర్ డ్రెస్‌లో సరికొత్త లుక్‌లో దర్శనం ఇచ్చింది. కుర్ర హీరోయిన్స్‌కు ఏ మాత్రం తీసిపోకుండా తన అందంతో మాయ చేస్తుంది ఈ చిన్నది.

# టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్‌కు చుక్కలు చూపించిన కీర్తిసురేష్

టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్లు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియాలో ప్రతి షాపింగ్ మాల్‌లో లేదా మెట్రో సీటీలలోని విధులలో కనిపిస్తుంటారు. కేవలం ఐస్‌క్రీమ్ అమ్మడం మాత్రమే కాదు, కస్టమర్లతో ఐస్‌క్రీమ్ ఇవ్వకుండా ఒక ఆట ఆడుకుంటారు. ఐస్‌క్రీమ్ కోన్‌ను కస్టమర్‌కు ఇచ్చేలా చేసి, చివరి క్షణంలో దాన్ని తిరిగి లాగేసుకుంటారు. ఐస్‌క్రీమ్‌ను పైకి ఎత్తడం, తిప్పడం, లేదా కోన్‌ను ఖాళీగా ఇచ్చి ఆశ్చర్యపరచడం వంటివి చాలా వరకు వీడియోలలో చూసే ఉంటాము. అయితే టర్కిష్ ఐస్‌క్రీమ్ తిందాం అని షాప్‌కి వెళ్లిన స్టార్ నటి కీర్తి సురేష్‌ని చాలాసేపు ఆటపట్టించాడు ఒక ఐస్‌క్రీమ్ వెండర్. ఐస్‌క్రీమ్ ఇచ్చినట్లే ఇచ్చి తీసుకోవడం. మళ్లీ కోన్ కీర్తి సురేశ్ చేతిలో పెట్టడం చేశాడు. చివరగా కీర్తి చేతిలో ఐస్‌క్రీమ్ పెట్టాడు. అయితే ఐస్‌క్రీమ్ ఇచ్చిన అనంతరం అసలు ఆటను చూపించింది కీర్తి సురేష్. తన వద్ద ఉన్న డబ్బులను తీసుకోమంటూ వాళ్లు వాడిన ట్రిక్ వారిమీదే ప్రయోగించింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# ఆ స్టార్ హీరో నాకన్నా చిన్నపిల్లాడిలా కనిపిస్తాడు : జాన్వీకపూర్



బాలీవుడ్ ముద్దగుమ్మ జాన్వీ కపూర్ హీరోయిన్ గా హిందీలో రాణిస్తుంది. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ మూవీస్ లొనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోతుంది ఈ చిన్నది. ఇక సోషల్ మీడియాలో జాన్వీ అందాలకు యమా క్రేజ్ ఉంది. అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఈ బ్యూటీ దేవర సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ మెప్పించి మంచి మార్కులు కొట్టేసింది జాన్వీ. ఇక ఇప్పుడు ఈ అమ్మడు దేవర 2లో నటిస్తుంది. అలాగే రామ్ చరణ్ తోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే జాన్వీ కపూర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జాన్వీ కపూర్ గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్ స్టార్ హీరో గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆయన వయసు రోజు రోజుకు తగ్గుతుంది అని చెప్పుకొచ్చింది. ఇంతకూ ఆ స్టార్ హీరో ఎవరో తెలుసా.? మీరు గెస్ చేసే ఉంటారు ఆయన ఎవరో కాదు సూపర్ స్టార్ మహేష్ బాబు. గతంలో ఓ ఇంటర్వ్యూలో మహేష్ గురుంచి జాన్వీ మాట్లాడింది. మహేష్ బాబు గురించి మాట్లాడుతూ.. ఆయనకు వయసు అవ్వదు. ఆయనకు రోజు రోజుకు వయసు తగ్గిపోతుంది. ఎంతో హ్యాండ్సమ్ గా ఉంటారు. కొన్నిసార్లు నా కన్నా చిన్నవాడిగా కనిపిస్తారు అని తెలిపింది జాన్వీ. ఈ కామెంట్స్ ను మహేష్ అభిమానులు సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. మహేష్ ప్రస్తుతం రాజమౌళి సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవలే ఒడిశాలో షూటింగ్ పూర్తి చేశారు టీమ్. అలాగే జాన్వీ ప్రస్తుతం రామ్ చరణ్ బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది.



# సమంతకు ఓటీటీ అవార్డు

టాలీవుడ్ స్టార్ నటి సమంతకు ఓటీటీ ఉత్తమ నటి అవార్డు దక్కింది. సామ్ నటించిన వెబ్ సిరీస్ 'సిటాడెల్ : హనీ బన్నీ' లో ఉత్తమ నటన కనబరిచినందుకు ఓ మీడియా సంస్థ సమంతను ఈ పురస్కారంతో సత్కరించింది. దీన్ని గెలుచుకోవడంపై సామ్ సంతోషం వ్యక్తం చేసింది. ప్రతికూల పరిస్థితుల మధ్య ఈ సిరీస్‌ను పూర్తి చేయడమే తనకు ఒక అవార్డు అని పేర్కొంది. రాజ్ అండ్ డీకే, వరుణ్ ధావన్ వల్లే తాను ఈ సిరీస్‌ను విజయవంతంగా పూర్తి చేయగలిగినట్లు చెప్పుకొచ్చింది. ఈ సిరీస్‌ను కంప్లీట్ చేయడం కోసం వారు ఎంతో ఓపికతో వ్యవహరించారని, తనను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని తెలిపింది. తనను నమ్మిన వారందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు సామ్ చెప్పుకొచ్చింది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656